



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX



విలేకరులు కావలెను

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను

తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి,

సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్న వారికి

ఆహ్వానం పలుకుతుంది

సంప్రదించాల్సిన చిరునామా

సెల్ : 9849499960,9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 197 | ఆదివారం 13-07-2025 | పేజీలు : 12 | వెల-3




## 15, 16 తేదీల్లో సీఎం ఢిల్లీ పర్యటన

**అమిత్‌షాతో సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**బనకచర్లపై జలశక్తి మంత్రితో సమావేశం**



# రాష్ట్రానికి మరో 39,602 కోట్ల పెట్టుబడులు

### 31,399 మందికి ఉద్యోగాలు.. తిరుపతిలో ఒకటి, విశాఖలో 2 స్టార్ హొటళ్లు

### రూ.12,682 కోట్లతో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు.. ఎస్ఐపీసీ భేటీలో ఓకే

రాష్ట్రానికి మరో రూ.39,602 కోట్ల పెట్టుబడులు తెచ్చి.. 31,399 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రణాళికకు రాష్ట్రస్థాయి పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఒకటి, విశాఖలో రెండు స్టార్ హొటళ్లతోపాటు, రూ.12,682 కోట్ల పెట్టుబడులతో 5,720 మందికి ఉద్యోగాలు కల్పించే రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన శనివారం జరిగిన ఎస్ఐపీసీ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి యువరాజ్, న్యూ అండ్ రెన్యువల్ ఎనర్జీ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ ఎండీ కమలాకరబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలివి.. విశాఖపట్నంలో ఐటీసీ హొటల్స్ లిమిటెడ్ రూ.328 కోట్లతో 5 స్టార్ హొటల్‌ను నిర్మిస్తుంది. దీనిలో 1100 మందికి ఉపాధి లభిస్తుంది. విశాఖలో లాన్‌సమ్ లీజర్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రూ.88 కోట్లతో 5 స్టార్ హొటల్‌ను నిర్మిస్తుంది.

## సూళ్లూరుపేటలో భారీగా గంజాయి పట్టివేత



# గుడివాడలో హైటెన్షన్



**పేర్ని ఉన్మాద వ్యాఖ్యలపై ఫైర్.. వైసీపీ సమావేశం ముట్టడి పేర్ని నాని వస్తే నిలదీయాలని నిర్ణయించిన టీడీపీ కార్యకర్తలు**

**మచిలీపట్నంలో నాని గృహ నిర్బంధం.. ఉద్రిక్తత నేపథ్యంలో కొడాలి డుమ్మా**

**కృష్ణా జడ్పీ చైర్‌పర్సన్ హారిక కారుపై దేశం శ్రేణుల దాడి.. పగిలిన అద్దాలు**

"ఎన్నిసార్లు రప్పా రప్పా అంటార్రా.. అధికారం రాగానే.. చీకట్లో కన్ను కొడితే నరికెయ్యాలి" అంటూ.. వైసీపీ కార్యకర్తలను రెచ్చగొడుతూ ఉన్మాద వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై ఉమ్మడి కృషా? జిల్లా టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం గుడివాడ 'కే' కన్వెన్షన్‌లో వైసీపీ నిర్వహించ తలపెట్టిన 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ' సమావేశానికి పేర్ని నానీ వస్తున్నట్టు తెలుసుకుని.. అడ్డుకునేందుకు టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అప్రమత్తమైన పోలీసులు టీడీపీ కార్యకర్తలను అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు అదనపు బలగాలను రంగంలోకి దింపారు. మరోవైపు, మచిలీపట్నం నుంచి పేర్ని నాని గుడివాడకు రాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నేపథ్యంలో కొడాలి నాని డుమ్మా కొట్టారు. పేర్ని నాని బయలుదేరే ప్రయత్నం చేసినా. పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మరోవైపు మచిలీపట్నం, అవనిగడ్డ పోలీసు స్టేషన్లలో పేర్నిపై కేసులు నమోదయ్యాయి.

## పవన్ పై మరోసారి ప్రకాశ్ రాజ్ విమర్శలు



హిందీ భాష పెద్దమ్మ అన్న పవన్ కళ్యాణ్

హిందీ నేర్చుకోవడం అంటే ఉనికిని కోల్పోయినట్టు కాదని వ్యాఖ్య

ఈ రేంజ్ కి అమ్ముకోవడమా అంటూ పవన్ పై విమర్శలు

## రాజకీయ న్యాయానికి భరోసా!

**సవరణలతోనే సామాజిక, ఆర్థిక న్యాయం సాధ్యం**

**అంబేద్కర్ మాటల్లోంచే ఆర్టికల్ 32కు ఊపిరి**

**ఇప్పుడు రాజ్యాంగానికి రక్షణ కవచం అదే**

**రాజ్యాంగ రచనే ఒక రక్తపాత రహిత విప్లవం**

**భావితరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు**

**భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్**



ప్రజాస్వామ్య ప్రక్రియలో దేశంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి కూడా న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పిలుపునిచ్చారు. దీన్నే ఆయన రాజకీయ న్యాయం(పొలిటికల్ జస్టిస)గా అభివరి?ంచారు. ఆర్థిక, సామాజిక న్యాయాలతో పాటుగా 'రాజకీయ న్యాయం' జరిగేట్లు చూడాలన్న లక్ష్యానికి అందరూ

## సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

**లిక్కర్ స్కామ్ కేసులో నేడు విచారణకు హాజరుకావాల్సిన విజయసాయి**

**ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్ కు సమాచారం పంపిన వైనం**

**విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి**



ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరుకావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకాలేనని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. తనకు ముందుగా నిర?యించుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని..

# గుడివాడలో హైటెన్షన్

## పోలీసుల మాట బేఖాతరు

'బాబు ష్యూరిటీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కృషా? జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక కారును టీడీపీ శ్రేణులు అడ్డగించారు. పోలీసులు కూడా ఆమెను వెనక్కి వెళ్లిపోవాలని సూచించారు. అయినా, ఆమె లెక్కచేయకపోవడంతో ఈలోగా టీడీపీ శ్రేణు లు హారిక కారు అద్దాలు ధ్వంసం చేశారు. గతం గుర్తు చేస్తూ..: 'కుప్పంలో చంద్రబాబు గెలిస్తే రాజకీయాలు వదిలేసి ఆయన బూట్లు పాలిష్ చేస్తూ ఆయన దగ్గరే పడుంటా.' అంటూ గత ఎన్నికల ముందు కొడాలి నానీ చేసిన వ్యాఖ్యలను టీడీపీ కార్యకర్తలు గుర్తు చేశారు. 'ఓటమి తర్వాత ఈ సవాల్‌ను మరిచిపోయారు' అంటూ గుడివాడలో భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. నాని ఎక్కడ దాక్కున్నా బయటకు రావాలని శ్రేణులు నినాదాలు చేశారు. గుడివాడలో పరిస్థితి ఉద్రిక్తతంగా ఉందని.. వెనక్కి వెళ్లిపోవాలని నచ్చజెప్పిన పోలీసులపై వైసీపీ నాయకురాలు, కృషా? జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఆమె భర్త ఉప్పాల రాములు రెచ్చిపోయారు. నాగవరప్పాడు వంతెన వద్ద వారి కారును నిలిపివేయడంతో "మా కారునే ఆపుతారా.. కొడకల్లారా?" అంటూ ఉప్పాల రాము వేలు పెట్టి చూపిస్తూ పోలీసులను హెచ్చరించారు. 'పోలీసు లం... కొడకడా ఏం పీకుతున్నావ్ రా!?' అంటూ హారిక సైతం ఓ పోలీసుపై విరుచుకుపడ్డారు. పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. హారిక అసభ్య పదజాలంతో టీడీపీ శ్రేణులను సైతం రెచ్చగొట్టారు. అనంతరం.. గుడివాడ వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు చేరుకుని టీడీపీ నాయకులు తనపై దాడిచేశారని ఫిర్యాదు చేశారు. తమ తప్పేమీ లేదన్నట్టు హారిక మొసలి కన్నీరు కార్చారు.

# రాజకీయ న్యాయానికి భరోసా!

కట్టుబడి ఉండేందుకు ప్రయత్నించాలని కోరారు. భవిష్యత్తు అవసరాల రీత్యా రాజ్యాంగాన్ని సవరించడాన్ని అంబేద్కర్ స్వాగతించారని, మనం కూడా అదే సూర్తితో పని చేయాలని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర" అంశంపై జరిగిన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి పాల్గొని, ప్రసంగించారు. ఈ అంశం తన మనసుకు నచ్చినదని, దీనిపై ఇప్పటికే దేశదేశాల్లో మాట్లాడానని చెప్పారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర వెలకట్టలేనిదని, ప్రపంచవ్యాప్తంగా ఆయన గొప్పదనాన్ని గుర్తించారని అన్నారు. అంబేద్కర్‌కు 1953లో డీలిట్ ఇచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రసంగించే అవకాశం రావడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. రాజ్యాంగ రచన సమయంలో అంబేద్కర్ ఆలోచనా సరళిని విశ్లేషిస్తూ, అతి సమైక్య, అతి కేంద్రీక ృత రాజ్యాంగాన్ని అంబేద్కర్ వ్యతిరేకించారని జస్టిస్ గవాయ్ అన్నారు. మొదటి రాజ్యాంగ సభ సమావేశంలో రాజ్యాంగ లక్ష్యాలు, తీర్మానాలు ఎలా ఉండాలనే అంశమై అంబేద్కర్ మాట్లాడినపుడు అందరూ ముగ్ధులయ్యారని తెలిపారు. అందరూ హక్కుల గురించే మాట్లాడుతున్నారని, వాటిని చేర్చాక ఎలా కాపాడుకోవాలో ఎవరూ మాట్లాడరేంటని ప్రశ్నించారని తెలిపారు. ఆయన మాటల్లోంచే రైట్ టు కాన్‌స్టిట్యూషనల్ రెమెడీస(ఆర్టికల్ 32) వచ్చిందని చెప్పారు. ఈ ఆర్టికల్ రాజ్యాంగానికి ఆత్మలా, రక్షణ కవచంలా పని చేస్తోందని అన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. రాజ్యాంగ రచన ఒక రక్తపాత రహిత విప్లవమని కొనియాడారు.

**భవిష్యత్తు తరాల్ని ద ృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ రచన**

కాలానుగుణంగా సవాళ్లను అధిగమించడానికి రాజ్యాంగ సవరణలు చేయడం ద్వారా ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సాధించవచ్చని జస్టిస్ గవాయ్ అన్నారు. రాజకీయ మార్గంలో సోషలిస్ట్ సిద్ధాంతంతో రాజ్యాంగ నిర్మాణం జరిగినప్పటికీ నాటి తీర్మానాలలో సామాజిక, ఆర్థిక సమానత్వానికి సంబంధించిన అంశాలు తక్కువగానే ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగ సభకు అంబేద్కర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం దేశ విభజన తర్వాత తూర్పు పాకిస్థాన్‌లో ఉందని తెలిపారు. ఆయన రాజ్యాంగ సభలో అడుగు పెట్టే నాటికి రాజ్యాంగ రచన కమిటీలో సభ్యునిగా ఉంటాననే సంగతి కూడా తెలియదన్నారు. రెండు సంవత్సరాల కష్టం తర్వాత రచనా సంఘం సవివరంగా రాజ్యాంగ ప్రతిని సభకు సమర్పించిందని చెప్పారు. ఆనాడుఅంబేద్కర్ తన ప్రసంగంలో రాజ్యాంగం అంటే ఏమిటి? దేనికి ప్రతిరూపంగా నిలుస్తుంది? వంటి ప్రశ్నలకు వివరణలు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. "అమెరికాలో లాగా సమాఖ్య వ్యవస్థ ఉంటుంది కానీ, అక్కడిలాగా ద్వంద్వ పౌరసత్వం ఉండదు. అక్కడలా కేంద్రానికి, రాష్ట్రానికి వేర్వేరు రాజ్యాంగాలు ఉండవు. మనది ఒకటే మిషన్... ఒకటే రాజ్యాంగం. దేశం ఐక్యంగా ఉండటానికి అది అవసరమని అంబేద్కర్ గట్టిగా నమ్మారు. వాదించారు. భారత రాజ్యాంగాన్ని ఒకవైపు నుంచి చూస్తే మరీ కఠినంగా ఉందని, మరోవైపు నుంచి చూస్తే మరీ ఉదారంగా ఉందని విమర్శలు వచ్చాయి. వాటికి అంబేద్కర్ సమాధానమిస్తూ, తాము రాజ్యాంగాన్ని భావి తరాలను ద ృష్టిలో ఉంచుకొని రచించామని చెప్పారు" అని జస్టిస్ గవాయ్ తెలిపారు. మన రాజ్యాంగం మరీ సమాఖ్య రూపంలో ఉందని కొందరు, కేంద్రీక ృతంగా ఉందని కొందరు విమర్శించగా, శాంతి, యుద్ధ సమయాల్లో దేశాన్ని ఏకతాటిపై నడిపించడానికి వీలుగా అలా రూపొందించామని అంబేద్కర్ చెప్పారన్నారు. 75 సంవత్సరాల పయనంలో భారత్ బయట నుంచి, దేశీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొందని, భారతీయులంతా ఏకతాటిపై ఉన్నారని చాటి చెప్పిందని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడంతో రాజ్యాంగం పాత్ర వెలకట్టలేనిదన్నారు.

# ఉపాధి కోసం వెళ్లారు... ఉగ్ర మూకల బారిన పడ్డారు

**ఇన్‌స్టా ఉద్యోగ ప్రకటనతో మోసపోయిన ఇంజనీరింగ్ నిరుద్యోగులు**

**థాయ్‌ల్యాండ్ వచ్చిన వారిని మయన్మార్‌కు తరలింపు**

**డ్రగ్స్ తీసుకోవాలంటూ చిత్రహింసలు**

**రక్షించాలని తల్లిదండ్రులకు ఫోన్**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేశ్‌ను కలిసిన తల్లిదండ్రులు**

మెరుగైన ఉపాధి అవకాశాల కోసం విదేశాలకు వెళ్లిన యువత ఉగ్ర, డ్రగ్స్ ముఠాల చేతుల్లో చిక్కుకోవడంతో స్థానికంగా వారి తల్లిదండ్రులు విలవిలలాడుతున్నారు. తమ పిల్లలను రక్షించి, సురక్షితంగా స్వస్థలాలకు రప్పించాలంటూ కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మే నెలలో ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఉద్యోగ ప్రకటన వచ్చింది. ఆకర్షణీయమైన ప్యాకేజీ కావడంతో విశాఖపట్నం నుంచి ముగ్గురు, విజయనగరం నుంచి ఇద్దరు, కడప జిల్లా నుంచి నలుగురు, హైదరాబాద్ నుంచి ముగ్గురు... మొత్తం 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన థాయ్‌ల్యాండ్ ప్రతినిధులతో వారు మాట్లాడారు. ఇంజనీరింగ్ చేసి, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న నిరుద్యోగ యువత... ప్రకటనదారులు చెప్పిన తీయని, ఆకర్షణీయమైన కబుర్లను నమ్మారు. వారు సూచించినట్లుగా వారివారి ప్రాంతాల నుంచి బయలుదేరి మే 9న థాయ్‌ల్యాండ్‌కు చేరుకున్నారు. థాయ్‌ల్యాండ్‌లో మొదటి రోజు చక్కగా చూసుకున్న ప్రకటనదారులు... ఆ మరుసటి రోజునే ఉద్యోగం కోసం వచ్చిన వారికి ముసుగులు వేసి మయన్మార్ తరలించారు. వారి కుటుంబ సభ్యులు చెప్పిన సమాచారం మేరకు... ఉద్యోగార్థులందరినీ మయన్మార్‌లో ఒక నది ఒడ్డున ఉన్న క్యాంప్‌లో ఉంచారు. చిత్రహింసలు పెట్టారు. డ్రగ్స్ తీసుకోవాలంటూ ఒత్తిడి చేశారు. నిరాకరించిన వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. వెళ్లిన 12 మందిలో విశాఖ, హైదరాబాద్‌కు చెందిన వారు ఇద్దరు... వారి చెర నుంచి తప్పించుకొని స్వస్థలాలకు చేరుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడే ఉన్నారు. ఎవరూ లేని సమయంలో తల్లిదండ్రులకు ఫోన్‌లో తమ పరిస్థితిని బాధితులు వివరించారు. తామున్న ప్రాంతం లొకేషన్‌ను షేర్ చేశారు. తమను రక్షించాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో బెంబేలెత్తిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఇప్పటికే కడప, హైదరాబాద్ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. ఇదే విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితలను బాధితుల కుటుంబ సభ్యులు కలిశారు. స్పందించిన పవన్ కల్యాణ్, లోకేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖతో మాట్లాడారు. ఆ ఉగ్రమూకల చెరలో మనదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది వరకూ ఉన్నట్లు సమాచారం. తాము చేసుకున్న విన్నపాలపై ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలూ లేకపోవడంతో బాధితుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రాణాలతో తమ పిల్లలను ఇళ్లకు చేర్చాలని వారు కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.




# సెమిస్టర్‌కు కనీస హాజరు ఉండాల్సిందే

**పరీక్షలకు సంబంధించిన నిబంధన సరైందే**

**బీటెక్‌పై హైకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ**

బీటెక్ విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలకు హాజరయ్యేందుకు కనీస హాజరుశాతం తప్పనిసరని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. దీనికి సంబంధించి జేఎన్‌టీయూ కాకినాడ, జీఎంఆర్ఐటీ రూపొందించిన నిబంధనలను సమర్థించింది. కనీస హాజరు నిబంధన సహేతుకం కాదని, ఏకపక్షం అంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు చట్టం ముందు నిలబడవని పేర్కొంది. సింగిల్ జడ్జి తీర్పులోని ఈ భాగాన్ని రద్దు చేసింది. అయితే, ప్రస్తుత కేసులో కోర్టు ఆదేశాల మేరకు విద్యార్థి కౌశిక్ తన 4, 5వ సెమిస్టర్‌ను కొనసాగించారని గుర్తు చేసింది. కౌశిక్ 4, 5 సెమిస్టర్లను రద్దు చేసి, తిరిగి ఆయనను 3వ సెమిస్టర్‌కు పంపించడం సముచితం కాదని అభిప్రాయపడింది. ఇలా చేయడం వల్ల కౌశిక్ అకడమిక్ ప్రయోజనాలు దెబ్బతింటాయని పేర్కొంది. జీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ అకడమిక్ రెగ్యులేషన్ 9(ఐ)(జే) ప్రకారం మేకప్ క్లాస్‌లకు హాజరుకావడం ద్వారా తగిన హాజరుశాతం సాధిస్తే పరీక్ష రాసేందుకు అర్హత సాధించవచ్చని గుర్తు చేసింది. హాజరులోపాన్ని సరిదిద్దుకునేందుకు వీలుగా మేకప్ క్లాస్‌లకు హాజరయ్యేందుకు కౌశిక్‌ను అనుమతించింది. ఈ తీర్పుని ప్రత్యేక పరిస్థితుల్లో ఇస్తున్నామని, భవిష్యత్తులో ఈ ఉత్తర్వులను ప్రామాణికంగా తీసుకోవడానికి వీల్లేదని స్పషం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని జీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్‌లో బీటెక్(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) అభ్యసిస్తున్న బీవీకే కౌశిక్ అనారోగ్యం కారణంగా తరగతులకు హాజరుకాలేకపోయాడు. హాజరుశాతం 65న్ల కన్నా తక్కువగా ఉందనే కారణంతో కళాశాల యాజమాన్యం ఆయనను మూడవ సెమిస్టర్ పరీక్షలకు అనుమతించలేదు. దీంతో కౌశిక్ హైకోర్టును ఆశ్రయించగా, పరీక్షలు రాసేందుకు అనుమతించిన కళాశాల యాజమాన్యం, ఫలితాలు మాత్రం వెల్లడించలేదు. దీంతో మూడవ సెమిస్టర్ ఫలితాలు వెల్లడించడంతో పాటు నాలుగవ సెమిస్టర్ క్లాసులకు హాజరయ్యేందుకు అనుమతించేలా కళాశాల యాజమాన్యాన్ని ఆదేశించాలని కోరుతూ కౌశిక్ మరో పిటిషన్ దాఖలు చేశారు

## 15, 16 తేదీల్లో సీఎం ఢిల్లీ పర్యటన

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటన నిమిత్తం 15, 16 తేదీల్లో ఢిల్లీ వెళుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సీఎం సమావేశం కానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన అంశాలను ఆయా మంత్రిత్వ శాఖలతో సీఎం చర్చించనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు అదే రోజు మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష?వ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీ డాక్టర్ వికాస్ కుమార్‌తో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నారు. 16న కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం సమావేశమవుతారు. అనంతరం నార్త్ బ్లాక్‌లో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అవుతారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయనతో చర్చించనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) నిర్వహించే బిజినెస్ కానారేన్స్‌కు సీఎం హాజరవుతారు. 17 ఉదయం 9.30కు సీఎం ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరి వస్తారు.

## రాష్ట్రానికి మరో 39,602 కోట్ల పెట్టుబడులు

720 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.తిరుపతిలో స్టార్‌టర్న్ హెూటల్స్ రూ.165 కోట్లతో 5 స్టార్ హెూటల్‌ను నిర్మిస్తుంది. ఇందులో 280 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. చిత్తూరులో శ్రీజా మహిళా ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రూ.202 కోట్లతో 1400 మందికి ఉద్యోగాలు కల్పించే ఇంటిగ్రేటెడ్ డెయిరీని స్థాపిస్తుంది.విశాఖ మధురవాడలో ఫినమ్ పీపుల్ ప్రైవేటు లిమిటెడ్ రూ.205 కోట్లతో 2500 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రొడక్ట్ డెవల్‌పమెంట్, ఐటీ సర్వీసెస్ ఇంప్లిమెంటేషన్ కింద ప్రతిభావంతులకు శిక్షణ ఇచ్చే ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది.తిరుపతిలో గ్రీన్‌లాన్ లిమిటెడ్ రూ.1147 కోట్లతో 1478 మందికి ఉద్యోగాలు. ఏక్సింట్ ఫార్మా రూ.1350 కోట్లతో 1779 మందికి ఉద్యోగాలు. కర్నూలులో అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ రూ.6990 కోట్లతో 2138 మందికి ఉద్యోగాలు. కడపలో జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్స్ రూ.4500 కోట్లతో 2700 మందికి ఉద్యోగాలు. అనకాపల్లిలో రెన్యూ ఫొటోవోల్టాక్స్ రూ.3700 కోట్లతో 1200 మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర?యం.అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో లారస్ ల్యాబ్స్ రూ.5630 కోట్ల పెట్టుబడితో 6350 మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థకు 600 ఎకరాలు కేటాయింపు.విశాఖ, విజయవాడల్లో లులూ గ్రూప్ రూ.1222 కోట్లతో 1500 మందికి ఉద్యోగాలు, చిత్తూరు జిల్లా కుప్పంలో ఏస్ ఇంటర్నేషనల్ రూ.1000 కోట్లతో 2000 మందికి ఉద్యోగాలు. శ్రీకాకుళంలో వీఎసఆర్ సర్కన్ రూ.39.32 కోట్లతో 246 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేయాలని నిర?యం.మల్లవల్లిలో అవిస ఫుడ్స్ రూ.8,391 కోట్లతో 16,596 మందికి ఉద్యోగాలు కల్పించే మెగా ఫుడ్‌పార్కుకు 115 ఎకరాల కేటాయింపు.కర్నూలు, నంద్యాలలో రెన్యూ వయోమన్ పవర్ లిమిటెడ్ రూ.1800 కోట్లతో 300 మందికి ఉద్యోగాలు కల్పించే విండ్ పవర్ ప్రాజెక్టుకు ఆమోదంకర్నూలు, నంద్యాలలో రెన్యూ విక్రమ్‌శక్తి రూ.3600 కోట్లతో 760 మందికి ఉద్యోగాలు కల్పించే 600 మెగావాట్ల పవన విద్యుత్తు ప్రాజెక్టుకు ఆమోదంకడపలో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ రూ.2000 కోట్లతో 1380 మందికి ఉద్యోగాలు కల్పించే 400 మెగావాట్ల సోలార్ పార్కుకు 2400 ఎకరాలు కేటాయింపు. శ్రీకాకుళంలో పీవీఎస్ రామ్మోహన్ కంపెనీ రూ.204 కోట్లతో 1000 ఉద్యోగాలు కల్పించే రోజుకు 30 టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు ఆమోదం.నంద్యాలలో ఆర్వీఆర్ ప్రాజెక్టు రూ.4709 కోట్లతో 1200 మందికి ఉద్యోగాలు కల్పించే 800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు ప్రాజెక్టుకు ఆమోదం. అమరావతిలో కేపీ గ్రూప్ రూ.25 కోట్లతో 500 మందికి ఉద్యోగాలు ఇచ్చే గ్లోబల్ రెన్యువబుల్ స్కిల్‌డెవల్‌పమెంట్ సెంటర్‌కు ఆమోదం.

## సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందరరేగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.


## పవన్ పై మరోసారి ప్రకాశ్ రాజ్ విమర్శలు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. నిన్న హైదరాబాద్ లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వరో?త్సవ వేడుకల్లో పవన్ పాల్గొని హిందీ గురించి మాట్లాడారు. మాత ృభాష అమ్మ అయితే, హిందీ భాష పెద్దమ్మ అని ఆయన అన్నారు. మనం హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోయినట్టు కాదని... మనం మరింత బలపడటం అని చెప్పారు. ఇంకో భాషను అంగీకరించడం అంటే ఓడిపోవడం కాదని... కలిసి ప్రయాణం చేయడమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "ఈ రేంజ్ కి అమ్ముకోవడమా... ఛీఛీ... జస్ట్ ఆస్కింగ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## సూళ్లూరుపేటలో భారీగా గంజాయి పట్టివేత

ఒడిశా నుంచి చెన్నైకి తీసుకెళ్తున్న రూ.20 లక్షల విలువ చేసే 70.560 కిలోల గంజాయిని సూళ్లూరుపేట పోలీసులు శనివారం పట్టుకున్నారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సూళ్లూరుపేట పోలీసుస్టేషన్‌లో శనివారం ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. సూళ్లూరుపేట సీఐ మురళీక ృష?, ఎస్ఐ బ్రహ్మనాయుడు, తడ ఎస్ఐ కొండపనాయుడు సూళ్లూరుపేట హెూలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. నెల్లూరు వైపు నుంచి చెన్నై వెళ్తున్న ఏపీ 09 సీబీ 2966నంబరు కారును తనిఖీ చేశారు. వెనుక సీటు, డిక్కీలో నాలుగు బ్యాగ్‌లలో 70.560 కిలోల గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న తమిళనాడుకు చెందిన టీ.బిబిన్‌నాథ్, జే.రోహన్‌ను అదుపులోకి తీసుకుని కారుతో సహా పోలీసుస్టేషన్‌కు తరలించారు. విచారించగా ఒడిశాలో తక్కువ ధరకు కొనుగోలు చేసి చెన్నైలో అధిక ధరలకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు. నిందితులను అరెస్టు చేసి, వారి వద్దనున్న రెండు సెల్‌ఫోన్లు, రూ.20 లక్షల విలువ చేసే గంజాయి, కారును సీజ్ చేశారు. నిందితులు తమిళనాడులో గంజాయి రవాణా, హత్య కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు.

## ఉరకలేస్తున్న గోదావరి



గోదావరి వరద ఉరకలేస్తోంది. శనివారం సాయంత్రం నాటికి భద్రాచలం వద్ద 41.20 అడుగులకు వరదనీటి మట్టం చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువవుతోంది. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నిండుకుండను తలపిస్తోంది. ఇప్పటికే రెండు రోజులుగా పోలవరం ప్రాజెక్టు ఎగువన ముంపు మండలాలైన కుక్కునూరు, వే లేరుపాడు మండలాల్లో సుమారు 25 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేలేరుపాడు మండలం ఎద్దువాగులోకి వరదనీరు చేరడంతో ఎగువన ఉన్న గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. కుక్కునూరు మండలం గొమ్ముగూడెం చుట్టూ వరదనీరు చేరడంతో ఆ గ్రామంలోని 250కు పైగా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. దాచారం పునరావాస కాలనీలో నిరాశ్రయులందరికీ భోజన సౌకర్యం ఏర్పాటుచేశారు. అప్పటికప్పుడు సమీపంలో బోరు తవ్వి తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జడ్పీ సీఈవో శ్రీహరి ముంపు మండలాల్లోనే మకాం వేసి ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గోదావరి వరద మరింత పెరిగే సూచనలు కనిపిస్తుండడంతో సాధ్యమైనంత మేర పునరావాస కేంద్రాలకు తరలి రావాల్సిందిగా శనివారంనాడంతా ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజలకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):**నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు శనివారం నాడు ఎంతో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , విజయ కుమారి , కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మరియు ఒకప్పటి ఉపాధ్యాయులు అయినా సురేష్ కుమార్ , భార్గవి , నాగేంద్ర సార్ , మధు విశ్వనాథ్ , మహేంద్ర గౌడ్ , వెంకట్రావు సార్ మరియు 1998 నుండి 2002 వరకు ఎంసిఐ, ఎంబీఏ, ఎమ్మెస్సీ, బిసిఏ, ఏమ్కామ్ కోర్సుల నుండి 16 ల బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థుల్లో కొంత మంది విద్యార్థులు కంభం.రామచంద్ర రెడ్డి, ఆదినారాయణ, మధు సూధనబాబు, సురేష్ కుమార్, సుబ్బ చంద్ర, చంద్రశేఖర్ రెడ్డి చాగంటి, నరేంద్ర ఎర్రల, డేనియల్, చెంచు రెడ్డి, జయరామ్, విశ్వనాద్, చంద్రశేఖర్ రెడ్డి గడ్డం, గుత్తి గురురాజు, లు ఒక కోర్ కమిటీ గా ఏర్పాటు చేసుకుని దేశ , విదేశాలలోని స్నేహితులను అందరినీ ఒక చోట చేర్చాలనే అంకితభావం తో ఈ సమ్మేళనానికి నాంది పలికారు.ముందుగా ఈ కార్యక్రమాన్ని రామక ృషా?రెడ్డి గారు, విజయ కుమారి , హేమంత్ రెడ్డి మరియు ఒకప్పటి పూర్వ ఉపాధ్యాయులు దీప ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, కళాశాల విద్యార్థుల స్వాగత న ృత్యంతో కొనసాగించారు.పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ముందుగా కళాశాల ఒకప్పటి ప్రిన్సిపల్ అయిన జీ. రామక ృషా?రెడ్డి , విజయ కుమారికి ఎంతో గౌరవప్రదంగా సన్మానించారు. అలాగే విద్యార్థులు అందరూ కలిసి ఒకప్పటి ఉపాధ్యాయులు అయినా సురేష్ కుమార్ కి, భార్గవికి, నాగేంద్ర కి, మాధవ విశ్వనాథ్ కి, మహేంద్ర గౌడ్ కి, వెంకట్రావు కి సన్మానించారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ మీ అందరిని ఇక్కడ చూడడం ఎంతో మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది, ఇది అంతా చూడడానికి సంక్రాంతి పండగకి అల్లుళ్ళు ,కూతుర్లు, కొడుకులు, కోడళ్ళు ఇంటికి వస్తే ఎలా ఉంటుందో అలా ఉంది. ఈ కళాశాల 1984 లో ప్రారంభించడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు ఎప్పటికీ అప్పుడు మార్పు చెందుతూనే వస్తుంది దానికి మీలాంటి విద్యార్థులే కారణం, ఇక్కడ హాస్టల్స్, రైఫిల్ షూటింగ్, టెన్నిస్ కోర్టు, ఇండోర్ స్టేడియం అలాగే హేమంత్ సహకారంతో షటిల్ లో సౌత్ జోన్ లో జరిగిన టోర్నమెంట్స్ లో ఇప్పటివరకు స్థానాల్లో అలాగే అంతర్జాతీయ సెటిల్ టోర్నమెంట్లో జరిగిన వాటిలో మన కళాశాలలో రాయలసీమ యూనివర్సిటీ నుండి ఎన్నిక కూడా కావడం జరిగింది. అలాగే ఇన్స్పెక్షన్ జరిగినపడు 3 సైకిల్స్ లో ఏగ్రేడ్ రావడం జరిగింది.ఇటువంటివన్నీ కేవలం మా వల్లనే కాదు మీ సహకారం ఉండడంవల్లే మన కళాశాల ఈ స్థానంలో ఉండగలిగిందని ఎంతో గౌరవంగా చెప్పుకోగలను. మీరందరూ నా కూతుర్లు, కొడుకులతో సమానమే నీ దగ్గర నుండి నేను కళాశాలకు ఎటువంటి సహకారం కోరుకోవడం లేదు కానీ ఇప్పటి పిల్లలకి ఎంప్లాయ్మెంట్ గురించి ఆన్లైన్ లేదా లైవ్ క్లాసెస్ నిర్వహించి వాటి గురించి తెలియజేయడం మంచిది, మనం మన స్వార్థం చూసుకోవడం మంచిది కాదు అందరి గురించి ఆలోచిస్తూ ముందుకు వెళ్లాలి. మీరంతా ఇప్పుడు ఉన్న స్థానాల్లో ఇంకా ఎదుగుదల సంపాదించి మీరు అభివ ృద్ధి చెందుతూ మీ తోటి వారిని మన దేశాన్ని అభివ ృద్ధి చెందేలా దోహదపడాలని కోరుకుంటున్నా ను అని తెలియజేశారు.



# ఈటీవీలో సుమ అడ్డా



**మంత్రాలయం జూలై12 (నందినపత్రిక ప్రతినిధి)** సుమ యాంకర్ మాత ృభాష తెలుగు కాదు. అయినా తెలుగులో అనర్గళంగా మాట్లాడగలదు. ఒక్క తెలుగు మాత్రమే కాదు. తమిళం,మలయాళం,కన్నడ, ఆంగ్ల, హిందీ భాషల్లో అలవోకగా మాట్లాడగలరు. ఇక్కడా తడుముకోకుండా చలోక్తులు విసురుతూ, సందరోౌచితంగా మాట్లాడటం ఆమె ప్రత్యేకత. మీకుమానసిక శ్రమ లేకుండా నేనే చెబుతా. ఆమె తెలుగు బుల్లి తెర మహారాణి సుమకనకాల. మలయాళం మాత ృభాష. అయినా, తెలుగును ఒంట పట్టించుకుని, ఈభాషలో తిరుగులేని యాంకర్ గా నిలిచింది. కళ్యాణమస్తు చిత్రంతో తెలుగు వెండితెరకు పరిచయమై, కొన్ని పాత్రలు ధరించారు. కానీ యాంకర్ గా రంగప్రవేశం చేశాకా ఇక వెనుతిరిగి చూడలేదు. స్టార్ మహిళ నుంచి నేటి సుమ అడ్డా ఆమె షోలకు ఎదురులేదు. అందుకే రోజుకు 2.50 లక్షలు డిమాండ్ చేసినా ఎదురు చెప్పరు.

## బాపట్లలో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు





**బాపట్ల చీఫ్ బ్యూరో జులై 12 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 8వ వార్డు జమేదార్ పేటలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివ ృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివ ృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్ చింతా యేశోబు,క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముదురాళ్లపల్లెలో అత్యంత వైభవంగా శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి

# కళ్యాణం రమణీయం - కమనీయం.





**చాగలమర్రి , నందిపత్రిక** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారి వెల్లాల సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యములో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధఠరేగా ఆలయములో కల్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ పెద్దలు తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.పూజారి ఆదినారాయణ ఆధ్వర్యములో వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు జరిపి హారతులు ఇచ్చారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో భగవంతుని వేడుకున్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు తిప్పసాని జ్వాలా రెడ్డి సతీమణి వీరమ్మ కుమారుడు తిప్పసాని ఆనంద్ కుమార్ రెడ్డి సతీమణి తుషార , కుమారుడు లోహితాక్ష ఆదిత్య రెడ్డి , తిప్పసాని సుదర్శన్ రెడ్డి సతీమణి శోభారాణి కుటుంబ సభ్యులు , ఆలయ పెద్దలు , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.





# మధ్యవర్తిత్వం పై వారోత్సవాలు




**కర్నూలు నంది పత్రిక..** సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు శనివారం నాడు స్థానిక జడ్పీ కార్యాలయం నందు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ శివరాం మరియు శిక్షణ పొందిన మీడియేటర్స్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, ప్రసాదు మధ్యవర్తిత్వం పై ప్రజలకు అవగాహన కలిగించారు. మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో ప్రజలకు తెలియజేశారు. ఈ మీడియేషన్ ప్రక్రియ లో సమయం వ ృధా కాదు డబ్బు వ ృధా కాదు అని తెలియజేశారు. ఈ ఈ మీడియేషన్ వల్ల కేసులు త్వరత గతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. సమావేశంలో ట్రయినింగ్ న్యాయ వాదులు, బాలాజి, సుమలత, వినోద్ కుమార్, న్యాయవాది ప్రేమ్ కుమార్, ప్యారా లీగల్ వాలంటీర్ మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివ ృద్ధి పనులను వేగవంతం చేయాలి

### నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్






**కర్నూలు నంది పత్రిక..**నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివ ృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివ ృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషి.

## దక్షిణ మధ్య రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ ఎ. వెంకట రంగయ్య

**నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):** నంద్యాల రైల్వే స్టేషన్ అభివ ృద్ధికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక క ృషి చేస్తున్నారని దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ ఎ. వెంకట రంగయ్య అన్నారు.శనివారం నంద్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్ తో వెంకట రంగయ్య సమావేశమై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివ ృద్ధి పనులను పరిశీలించారు.నంద్యాల రైల్వే స్టేషన్ లో సమస్యల గురించి తెలుసుకున్నారు, డబలింగ్ పనులు, స్టేషన్ లో డ్రింకింగ్ వాటర్ గురించి , స్టాల్ లలో రేట్లు , లిఫ్ట్, నూతన ట్రైన్ ల ఏర్పాటు రేణిగుంట / తిరుపతి కి మధ్యాహ్న సమయం లో ప్యాసింజర్ / ఇంటర్సిటీ గురించి , నంద్యాల నుంచి గుంతకల్ కి డే టైమ్ లో ప్యాసింజర్ / ఇంటర్సిటీ ట్రైన్ ఏర్పాటు గురించి, కరోనా టైమ్ లో రద్దు చేయబడిన ప్యాసింజర్ ట్రైన్ ల గురించి, గుంటూరు బినంద్యాల బి తిరుపతి ట్రైన్ కు కోయిలకుంట్ల లో స్టాప్ గురించి , బేతంచర్ల స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ ట్రైన్ ల స్టాప్ గురించి , గుంటూరు బి ఔరంగాబాద్ (17253/17254) ట్రైన్ కు పాణ్యం, బుగ్గనిపల్లె, మల్కాపురం లలో స్టాప్ ఏర్పాటు, నంద్యాల రైల్వే స్టేషన్ లో కొత్త రాతి నంది విగ్రహం ఏర్పాటు , గాజులపల్లి రైల్వే స్టేషన్ పేరులో మహానంది అని పేరు వచ్చేలాగా ( గాజులపల్లిబి మహానంది రోడ్ ) ఏర్పాటు గురించి, కొత్త రైల్వే జోన్ ( విశాఖ) శ్రీధర్ గురించి చర్చించారు, ఉన్నత అధికారులు ద ృష్టికి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద ృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు.



# కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజలంత సహకరించాలి

## -కార్మికులకు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలి

నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన 12వ తేదీ అర్ధరాత్రి నుండి సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అర్థం చేసుకొని కార్మికులకు సహకరించాలని కోరారు ప్రజలకు నీరు అందకపోవడం వీధిలైట్లు వెలగకపోవడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యమే దానికి ప్రజా ప్రతినిధులు, కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,కే మహమ్మద్ గౌస్ లతోపాటు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, మరి కొంతమంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మ ృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర?యం మేరకు ఆప్కాస్ ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పినారని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు పట్టణమంతా ప్రజలకు మంచినీరును విడుదల చేయడంలోనూ విద్యుత్ అంతరాయం కలగకుండా చేయడంలోనూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అటువంటి కార్మికులకు కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసము తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని సమస్తరం నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేశామని, ఇప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



# అధికారుల నిర్లక్ష్యం వీడి శివపురం సంగమేశ్వరం లిఫ్టుల నుంచి నీళ్లు వదలాలి : సిపిఎం



కొత్తపల్లి - నంది పత్రిక : నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల ద్వారా ఎండుతున్న పంటలకు సాగునీరు విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం మండల కార్యదర్శి ఎస్ స్వాములు డిమాండ్ చేశారు క ృషా? నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్న కొత్తపల్లి మండలంలోని శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల కింద సాగు చేసిన పంటలు సరైన వర్షాలు లేక ఎండిపోతున్నాయి రైతులు వేసిన పంటలను చెడగొట్టుకునే పరిస్థితి వచ్చింది అయినా అధికారులకు ఎండుతున్న పంటలు కనిపించడం లేదని ఆరోపించారు స్థానిక ఎమ్మెల్యే జయ సూర్య జోక్యం చేసుకొని అధికారులను కదిలించి కనీసం ఈ వారంలోనైనా శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల నుంచి నీళ్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు నీళ్లు వదలకపోతే రైతులను సమీకరించి ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు

# చెంచు గిరిజన మహిళలకు చీరలు పంపిణి



శ్రీశైలం. జూలై 12 . (నంది పత్రిక ):చెంచు గిరిజన గుండెలలో నివాసం ఉంటున్న చీరలు మరియు టీ షర్ట్స్ పంపిణి చేసిన జేఎస్అర్ ఫ్రెండ్స్ సంస్థ చైర్మన్ చెల్వ రాజు వారి బ ృందం పంపిణి చేయడం జరిగింది. దోర్నాల మండలం పరిధిలో చెరువు గూడెంలో నివాసితులు చెంచు గిరిజన మహిళలకి జేఎస్అర్ ఫ్రెండ్స్ సెల్వరాజ్ మరియు వారి బ ృందం, కిరణ్ నాయక్ తదితరులు వారు కలిసి చెంచు గూడెలు నివసితులకి చీరలు మరియు టీ. షర్ట్స్ మల్లికార్జున చెంచు గిరిజనా గూడెం లో ఉంటున్న చెంచు గిరిజిన మహిళలకి చీరలు మరియు టీ. షర్ట్స్, చెంచు గిరిజన విద్యార్థులకి నోట్ బుక్స్ మరియు పలకలు, వై. చెర్లోపల్లి గ్రామం లో కొత్త కాలానిలో చిన్న పిల్లలకి పలకలు మరియు నోట్ బుక్, వితంతులకి చీరలు వాళ్ళ అందరికి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది .ఈ పంపిణి కార్యక్రమంకి ముఖ్య అతిథిగా కొమరంభీమ్ ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంగం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం, కిరణ్, ఆనంద్, చిన్ని ,పి.గాలేయ్య మరియు చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని తో నా ప్రయాణంనాటక ప్రదర్శన

కర్నూలు నంది పత్రిక...... బుద్ధుని తో నా ప్రయాణం నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ , జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ లు కోరారు. కర్నూలు సి క్యాంపుసెంటర్లో వున్న టి.జి.వి.కళాక్షేత్రంలో ఈ నెల 16.7.2025 వ తేదీన అనగా బుధవారం రోజు సాయంత్రము 6.00 గంటలకు బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శన నిర్వహించబడుతుందని వారు తెలిపారు. వాస్తవ చరిత్ర తెలిపే ఈ నాటక ప్రదర్శనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు అందరూ పాల్గొని నాటక ప్రదర్శనను విజయవంతం చేయవలసినదిగా కోరుతూ వారు పిలుపునిచ్చారు.

# వక్ఫ్ బోర్డు భూములలో పేద ముస్లింలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.




నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణంలో అధికార పార్టీ నాయకుల మధ్య వివాదాస్పదమైన బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న సర్వేనెంబర్ 2183 సర్వేనెంబర్2 179 లోని వక్ ోబోర్డ్ భూములను అరులైన నిరుపేద ముస్లింలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్.. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమిని శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు. సిపిఐ నాయకులు %ం%.హబీబ్ బేగ్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ పి. సుశీలమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందరరేగా పై నాయకులు నంద్యాల పట్టణంలో గత నెల రోజులుగా అధికార నాయకుల మధ్య వివాదాస్పదమైన వక్ ోబోర్డ్ భూమిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల సమితి ఆధ్వర్యంలో 2010లో పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 2179.2183. 4 ఎకరాలలో అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాల కై భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకోవడం జరిగిందని ముత్తవలి రజాక్ మియా సిపిఐ నాయకుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని 6 సంవత్సరములుగా కోర్టులు చుట్టూ తిరగడం తో అప్పటి నంద్యాల శాసనసభ్యులు గ ృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శిల్ప మోహన్ రెడ్డి ఆ ప్రాంతంలోనే నిరుపేద ముస్లిం లకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని వక్ ోబోర్డు భూములు బడా పారిశ్రామివేతలకు కట్టె పెట్టెనందుకు అధికారికంగా కుట్ర చేస్తుందని నంద్యాల పట్టణంలో వందల ఎకరాలు భూములు అన్యాయక్రాంతమైనవక్ ోబోర్డు భూములు రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీ మేరకు నిరుపేద ముస్లింల అందరికీ ఒక బోర్డు భూములలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత 2010 నుండి సిపిఐ పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉన్నామని వక్ ో బోర్డు అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారని స్థానిక న్యాయశాఖ. మైనార్టీ శాఖ మాత్యులు. ఎన్ఎండి ఫరూక్ అర్హులైన నిరుపేదల ముస్లింలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ ఇన్సాఫ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం ప్రజలతో తిరిగి భూ పోరాటా లు నిర్వహించి వక్ ో బోర్డు భూములలో గుడిసెలు వేస్తామని పై నాయకులు ప్రభుత్వ అధికారులను. వక్ ోబోర్డు అధికారులను హెచ్చరించారు .

# రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వైఖరి మార్చుకోకపోతే

# సిమెంట్ ఫ్యాక్టరీని ముట్టడిస్తాం

## -ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామాలలో రాంకో సిమెంట్ పరిశ్రమ ఏర్పడి దశాబ్దలైన యాజమాన్యం రైతుల ద్వారా తీసుకున్న పొలాలకు నష్టపరిహారం ఇవ్వకుండా బాధిత రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకపోగా రైతులకు ఇబ్బందులకు గురి చేయడము జరుగుతుందని వీటిపై రాష్ట్ర గవర్నర్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రికి. పరిశ్రమల శాఖ మంత్రివర్యులకు . సిపిఐ. సిపిఎం.రాష్ట్ర కార్యదర్శులకు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు. రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అధికారులకు ఇతర ప్రజా సంఘాల పార్టీ నాయకులకు మెమోరాండాలు ద్వారా వారికి పంపడం జరుగుతుందని. రాంకో సిమెంట్ నష్టపోయిన రైతుల కుటుంబాలను ఆదుకొని వారి సమస్యలను పట్టించుకోక ఈ కింది డిమాండ్స్ ను అమలు చేయక పోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాంకో ఫ్యాక్టరీని ముట్టడిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్స్

1)రాంకో చుట్టూ పక్కల కాలుష్యం తో 5సం రాలుగా పంటలు నష్టపోతున్న రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి2)భూములిచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగ,ఉపాధి కల్పించాలి3)సిమెంట్ యాజమాన్యలు రైతుల నుండి కొనుగోలు చేసి బీడు భూములుగా ఉన్న వాటి ని రైతులు సాగుచేసుకునేలా అనుమతించాలి4) %+శీ%291ప్రకారం 75% స్థానికులకు సిమెంట్ పరిశ్రమలలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలి5)2013సం భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతు కుటుంబాల కు 20సం రాలు ఆర్థిక సహాయం సిమెంట్ కంపెనీ లు అందించాలి6)భూములు లిచ్చిన రైతులకు ఉపాధి, ఉద్యోగం ఇవ్వనిపక్షం లో సిమెంట్ యాజమాన్యం ప్రతి నెల పింఛన్ ఇచ్చి ఆదుకోవాలి. 7)దేవాదాయ భూములను ఆయా గ్రామాల రైతులే సాగుచేసుకోవాలి కంపెనీలు అడ్డుకోరాదు. 8)18గ్రామాల రైతులు తమ సాగు భూములను సిమెంట్ పరిశ్రమలకు కొల్పయారు కాబట్టిఆసక్తి ఉన్న రైతులకు ఆ భూములలో పశుగ్రాసం పెంచుకొని తద్వారా పాడిపరిశ్రమ ద్వారా ఉపాధి కల్పించాలి9) రాంకో, అల్ట్రాటెక్, అదాని పెన్నా, తదితర సిమెంట్ పరిశ్రమ లు దుమ్ము, దూళి, కాలుష్య నివారణ కు చర్యలు తీసుకోవాలి. 10)సిమెంట్ పరిశ్రమ ల బాధిత గ్రామాలలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యలను కాపాడాలి.




# సుదూర ప్రాంతాల్లో చౌక దుకాణాలు.

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొదుస్తున్న డీలర్లు.

## పర్యవేక్షణ మరచిన అధికారులు..

శిరివెళ్ల :(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ చౌక దుకాణాలు రేషన్ కార్డుదారులకు సుదూర ప్రాంతాల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు అనారోగ్య పరిస్థితులకు గురైన కార్డుదారులు దూరంగా ఉన్న రేషన్ షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. ఎప్పుడు చౌక దుకాణం తేరుస్తారో ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి నెలకొని ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాలకు టైమింగ్ పాటించాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా లెక్కచేయడం లేదని రేషన్ కార్డుదారులు వాపోతున్నారు. ప్రభుత్వ చౌక దుకాణం ఓపెన్ చేయాల్సిన సమయంలో తాళాలు వేసి పొంతన లేని సమాధానాలు చెబుతూ ఇతర ప్రాంతాల్లో పట్టణాల్లో. వ్యక్తిగత పనుల్లో సంచరిస్తున్నట్లు పేర్కొంటున్నారు. శిరివెళ్ల గ్రామంలోని 1 వ ప్రభుత్వ చౌక దుకాణం కార్డుదారులకు దూరంగా ఉండడంతో అక్కడ ఉన్నటువంటి మహిళలు, అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్న వారు 1వ సెంటర్ కు వెళ్లి సరుకులు తెచ్చుకోవడానికి అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తీరా సరుకులు తెచ్చుకుందామని షాపు వద్దకు వెళితే అక్కడ షాపు తాళం వేసి ఉండడం దుకాణంలో ఉండాల్సిన వారు ఎక్కడో వ్యక్తిగత వ్యాపారంలో మునిగి తేలుతున్నట్టు కార్డుదారులు పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ శాఖ మరియు పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణ మరిచిందని కనీసం నామమాత్రపు తనిఖీలైన చేయడం లేదని ప్రభుత్వ చౌక దుకాణాలు సమయ భావం పాటిస్తున్నాయా లేదా అని ఏమాత్రం పట్టించుకోవడంలేదని అసలు పర్యవేక్షణ చేసే బాధ్యత వారికి ఉందా లేదా అన్న సందేహాన్ని రేషన్ కార్డుదారులు వ్యక్తం చేస్తున్నారు. 1 వ ప్రభుత్వ చౌక దుకాణాన్ని రేషన్ కార్డులు అధికంగా ఉన్న ఏరియాకు బదిలీ చేసి కార్డుదారులు తంబు వేసే విధంగా సరుకులు సకాలంలో తెచ్చుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు.

# విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న స్కూల్స్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి



నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సెలవులు అన్ని రంగాలకు వర్తింపచేయడం జరిగింది. అదే విధంగానే విద్యారంగానికి కూడా ప్రభుత్వ సెలవులు ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు అయినా గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీలు కి ఇవ్వడం జరుగుతుంది. కానీ ప్రభుత్వం ఇచ్చిన సెలవులను లెక్కచేయకుండా ఇష్టరాజ్యంగా నంద్యాల జిల్లాలో కానీ నంద్యాల పట్టణంలో కొన్ని ప్రైవేటు కళాశాలలు ప్రైవేట్ స్కూల్స్ క్లాసులు నిర్వహించి ఆ క్లాసులకు ప్రైవేట్ టీచర్లు రావలసిందిగా ఒత్తిడికి గురి చేస్తున్నారు. ప్రభుత్వ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ అన్నారు. అదే విధంగానే కొంతమంది ప్రవేట్ టీచర్లు సార్ ప్రభుత్వ ప్రకటించిన సెలవుల్లో అన్నిటికి సెలవులు ఇస్తున్నారు. కానీ మా ప్రైవేట్ కళాశాలలో స్కూళ్లలో క్లాసులు ఈరోజు ఉంటాయి. మీరు తప్పనిసరిగా రావాలి అని అంటున్నారు. సెలవులు వచ్చేది అప్పుడప్పుడు సెలవులు వచ్చినప్పుడు కుటుంబంతో పిల్లలతో ఉండాలని ఎవరైనా భావిస్తారు. కానీ అటువంటి భాగ్యం మా ప్రవేట్ టీచర్లకు లేదు క్లాసులకు రాకపోతే మిమ్మల్ని తీసివేస్తాము అని మేనేజ్మెంట్ అంటుంది. ప్రభుత్వ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే ఒకవైపు మాకు మానసిక ఒత్తిడి ఉంటుంది. పిల్లలకు ఒత్తిడి పెరుగుతుంది అని ఆవేదన వ్యక్తపరిచారు అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలు లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా సెలవుల పూట క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలు స్కూల్ పై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి చర్యలు తీసుకోవాలని నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కమిటీగా కోరుతున్నామని నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. లేని పక్షాన ప్రైవేట్ టీచర్లను విద్యార్థులను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి నాగన్న, హరీష్, సంజయ్ పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల తనిఖీ చేపట్టాలి

### ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

### డిఇఓ కి రాయలసీమ విద్యార్థి సంఘాల జెఎసి నాయకుల వినతి

**కర్నూలు నంది పత్రిక..** ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పగడాల ఆనంద్ బాబు, ఎద్దుపెంట అంజి, బాలక్రిష? వాల్మీకి, ఎం హరి క్రిష?, కిరణ్ కుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ ని కోరారు. స్థానిక కర్నూలు నగరంలోని డిఈఓ కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిఈఓను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ -2009 నిబంధనలను అనుగుణంగా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో 25% ఉచిత విద్య అమలులో నిర్లక్ష్యం వహించిన మండల విద్యా శాఖ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల జెఏసి నేతలు కోరారు. కర్నూలు, కల్లూరు మండలాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, అనుమతులు లేని పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సినటు వంటి మండల విద్యాశాఖ అధికారులు అనుమతులు లేని పాఠశాల వివరాలు మా ద ృష్టికి రాలేదని చెబుతున్నారని, కల్లూరు మండల పరిధిలో 6 పాఠశాలలు, కర్నూలు మండల పరిధిలో 4 పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నరని, అలాగే మరి కొన్ని పాఠశాలలు కేవలం 1 నుండి 7 తరగతులు వరకు మాత్రమే అనుమతులు తీసుకొని 10వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నారని డిఇఓ కి ఫిర్యాదు చేశారు. ప్రవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా జీఓ నెంబర్: 1, 99 లను ఉల్లంఘిస్తూ ఒలంపియాడ్, టెక్నో, మేడి ఎయిమ్స్ పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలను అంగళ్లుగా మారుస్తూ నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్, బెల్ట్, టై, స్పోర్ట్స్ డ్రస్సులు, బూట్లు, వాటర్ బాటిల్ తో సహా విక్రయిస్తున్నారని, గాలి వెలుతురు లేనటువంటి ఇరుకు గదులలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, పాఠశాలల్లో కనీసం సురక్షితమైన త్రాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని, విద్యార్థులు ఆడుకోవడానికి సరైన క్రీడా మైదానం అందుబాటులో లేవని, వేల రూపాయలు ఫీజులు దండు కుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు టీచర్ల నియామకంలో పూర్తి స్థాయి నిర్లక్ష్యం చేస్తూ, అర్హత లేని వారి చేత విద్యా బోధన చేయిస్తున్నారని, చాలా ప్రైవేట్ స్కూల్స్ ఫైర్ అనుమతులు, రెన్యువల్స్ లేకుండానే నిర్వహిస్తున్నారని, విద్యార్థుల ట్రాన్స్పోర్ట్ కోసం పాత బస్సులు( కాలం చెల్లిన బస్సులు), ఫిట్ నెస్ లేని బస్సులు వినియోగించడం వల్ల ఉమ్మడి జిల్లాలో నిత్యం స్కూలు బస్సుల ప్రమాదాలు జరిగి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని డిఇఓ కి వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలల తనిఖీ చేపట్టాలని, నిబంధన విరుద్ధంగా ఉన్నటువంటి పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు.




# గంగవరం లో సుపరిపాలనలో తొలి అడుగు.

### తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్రాత్మకం : తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి

**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రవేశపెట్టిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలను చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి వివరించారు. ఈ సందర్బంగా చెన్నా రెడ్డి గారి సంజీవకుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్రాత్మకం సంక్షేమ పథకం అని అన్నారు. కుటుంబంలో ఎంతమంది చిన్నారులు విద్యార్థులు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తింపజేయడం గర్వించదగ్గ విషయమని అది ఒక నారా చంద్రబాబునాయుడు గారికి సాధ్యం అయ్యిందని సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూ త్వరలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రవేశపెడుతూ అన్నదాతలకు సైతం అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో రైతుల ఖాతాలలో చంద్రన్న కూటమి ప్రభుత్వం జమ చేయనున్నదని ప్రాజెక్టు చైర్మన్ పేర్కొన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నారెడ్డి గారి శివ లక్ష్మమ్మ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తొలి అడుగుతో..... ఇంటింటా తెలుగు తమ్ముళ్ల

### ఎమ్మెల్యే గిత్త జయ సూర్య




**జూపాడుబంగ్లా జులై 12 (నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు సుపరిపాలనకు తొలి అడుగు నినాదముతో డోర్ టు డోర్ క్యాంపింగ్ కు నాంది పలికారు. ఎమ్మెల్యే భాస్కరాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి యోగక్షేమాలు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నాడు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ అభివ ృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఇది మంచి ప్రభుత్వము అని ప్రజల అవసరాలను గుర్తించి అమలు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం పథకం, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు, చంద్రబాబు స్వరా?ంధ్ర -2047 పి -4 పథకాల కార్యచరణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. పి -4 పథకంలో పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి తీసుకురావడంతోపాటు ఆయా కుటుంబాల్లోని వ్యక్తులు నైపుణ్యాల ఆధారంగా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. అర్హత ఉండి పథకాలందని వారికి కూడా లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్బంగా హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గిరీష్వర రెడ్డి, పగిడాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, తర్తూర్ రమణారెడ్డి,, వేణుగోపాల్ రెడ్డి, పోతులపాడు మాజీ గ్రామ సర్పంచ్ రవికాంత్, తంగడంచ మాజీ సర్పంచ్ పిక్కిలి శ్రీనివాసులు, భాష, టిడిపి మహిళా నాయకురాలు ప్రసన్నలక్ష్మి, భాస్కరపురం మాజీ సర్పంచ్ మద్దూరు స్వామన్న , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



**రుద్రవరం ప్రతినిధి జూలై 12 (నంది పత్రిక):** శ్రీ సంతాల వేణుగోపాల స్వామి దేవస్థానం నుండి శనివారం జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ఇస్కాన్ భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని హరే క ృష? మంత్రాలను జపిస్తూ గ్రామంలో భక్తి పారవశ్యాన్ని నింపారు. ఈ రథయాత్రలో అహోబిలం, ప్రొద్దుటూరు, నంద్యాల, మార్కాపురం, కర్నూలు తదితర ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివచ్చారు. దేవస్థానం నుండి ప్రారంభమైన రథయాత్రను భక్తులు హరి నామ సంకీర్తనలతో రథాన్ని లాగుతూ బెస్త కాలనీ, అమ్మవారిశాల కూడలి, డొంక, పెద్దమ్మ స్వామి ఆలయం, పడమటి వీధి గుండా ముందుకు సాగించారు. ఈ సందర్బంగా అర్చకులు నిత్య త ృప్త దాస్ రథయాత్ర విశిష్టతను భక్తులకు వివరించారు. రథయాత్ర ముగిసిన అనంతరం, వేణుగోపాలస్వామి దేవస్థానంలో జగన్నాథుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు యాత్ర ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు, దేవాలయంలో భగవద్గీత బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం రుద్రవరంలో పండుగ వాతావరణం ఏర్పడింది.



# అవినీతి ఆరోపణలు కలిగిన ప్రిన్సిపల్ ను విధుల నుండి తొలిగించాలి




### చెట్లను నరికి విక్రయం జరిపిందంటే హాస్టల్లో ఎంత అవినీతి జరుగుతుందో ఎవరికి తెలుసు...

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...

**రాజుపాలెం మండలం జులై 12 నంది పత్రిక** వెల్లాలా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని తక్షణమే విధుల నుండి తొలగించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, రాజుపాలెం మండలం పరిధిలోని వెల్లాలా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తొలిశమ్మ గారు విద్యార్థులు ఉన్న టైంలో చెట్లను నరికితే ఎక్కడ బయటకు తెలుస్తుంది అనే ఉద్దేశంతో స్కూల్ తెరవక ముందే పాఠశాల పరిధిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో దాదాపు 25 సంవత్సరాలుగా పెరిగిన పెద్ద చెట్లను ఒక చిన్న సాకుతో కరెంటు తీగలకు అడ్డు వస్తున్నాయని చెప్పి వాస్తవానికి ఒక చెట్టు మాత్రమే అడ్డం ఉంటే ఈ సాకుతో దాదాపు లక్షల విలువ చేసే చెట్లను నరికించి విక్రయం జరిపిందని వారు విమర్శించారు, హాస్టల్లో చిన్నచిన్న వర్క్స్ కు సంబంధించి మిగిలిన ఐరన్ ప్లాస్టిక్ పైపులు మిగిలిన పుస్తకాలను అమ్ముకోవడం జరిగిందని వారు తెలియజేశారు, ఇవన్నీ ఎక్కడ బయటపడతాయని ఉద్దేశంతో హాస్టల్లో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకుండా మెయింటెనెన్స్ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఒక ప్రిన్సిపల్ గా ఉండి హాస్టల్ క్వార్టర్స్ లో ఉండాలి కానీ ఆమె నివాసానికి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థుల పర్యవేక్షణ చూసుకోకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా హాస్టల్లో సన్న బియ్యం వచ్చినప్పటికీ స్టోర్ బియ్యం తోనే విద్యార్థులకు భోజనం పెడుతూ మెనూ బిల్లులను అన్యాక్రాంతం చేస్తుందని వారు విమర్శించారు, ఇక్కడ నేనే రాజు నేనే మంత్రి నేను చెప్పిందే శాసనం అన్న విధంగా వ్యవహరిస్తూ పేద విద్యార్థుల సీట్ల విషయానికి వస్తే ఒక్కో సీటు కు 10 వేల నుండి 20 వేల వరకు వసూలు చేస్తుందని వారు తెలియజేశారు, నామమాత్రానికి ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి, అని చెప్పి ఎగ్జామ్ రాసిన పిల్లల మార్క్స్ ఇంతవరకు తెలియని పరిస్థితి ఎక్కడ సీటు వచ్చిందో ఎవరికి సీట్ రాలేదో విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో ఉన్నారు, ఎవరు డబ్బులు ఇస్తే వారికి సీటు అలాట్మెంట్ ఇలా పేద విద్యార్థుల సీట్లు కూడా అమ్ముకోవడం లో ఈమె ముందంజలో ఉన్నారని వారన్నారు, తక్షణమే వీటన్నింటినీ జిల్లా కలెక్టర్ గారు అంబేద్కర్ గురుకుల పాఠశాల డిస్టిక్ కోఆర్డినేటర్ గారు చర్యలు తీసుకొని వెల్లాల గురుకుల పాఠశాల పై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ జరిపి ఇక్కడి ప్రిన్సిపాల్ ను విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఆర్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం....

# ఆలమూరులో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**రుద్రవరం ప్రతినిధి జూలై 12 (నంది పత్రిక):** కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాలు, నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సూచనల మేరకు ప్రతి శనివారం నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా రుద్రవరం మండలం, ఆలమూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ఈ అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదాలు, ఇటీవల పెరిగిన జరిమానాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే పర్యవసానాలు, మైనర్లు అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే సమస్యలు, మరియు వాహన బీమా (ఇన్సూరెన్స్) యొక్క ప్రాముఖ్యత వంటి విషయాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించి, ప్రమాదాలను నివారించాలని ఎస్సై మహమ్మద్ రఫీ విజ్ఞప్తి చేశారు.



# ప్రజల సమస్యలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం



### రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.ఎం.పి.ఐ ) రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య డిమాండ్

**కడప ఇన్చార్జ్ జూలై 12 నంది పత్రిక** కడప నగరంలోని కోప్పర్తి గ్రామపంచాయతీ సమీపంలో గత ప్రభుత్వము ఎంతో అట్టహాసంగా చేపట్టిన జగనన్న కాలనీ లో దాదాపు 5700 కుటుంబాలకు ఇంటి స్థలాలు కల్పించి వారికి పక్కా గ ృహాలు నిర్మించడం జరిగినది. ఈరోజు ఉదయం రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.ఎం.పి.ఐ ) ఆధ్వర్యంలో పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ సందర్శించడం జరిగినది సందర్బంగా ఆర్.ఎం.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య గారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో నివాసముంటున్న కొంతమంది ఇప్పటికే ఇండ్లు పూర్తిచేసుకుని అక్కడే నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు కూలీ పనులు చేసుకొని చాలీచాలని బ్రతుకులతో వారు అక్కడ నివసిస్తున్నారు వారికి కావలసినటువంటి సిమెంట్ రోడ్లు గాని మంచినీటి సౌకర్యం కానీ వీధిలైట్లు గాని డ్రైనేజీ వ్యవస్థ గాని, వీధి కుళాయిలు కానీ ఏ ఒక్కటి కూడా అమలుపరచకుండా ఒక పాఠశాల కానీ నిర్మించకుండా కూటమి ప్రభుత్వం జగనన్న కాలనిల పై చాలా అలసత్వం వహిస్తుందా ఈ సందర్బంగా వారు వాపోయారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్కడ నివసిస్తున్న ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పిపించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ లలో నివసిస్తున్న ప్రజలకు మెయిన్ రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్ళాలి అంటే చీకటి పడితే దారిలో ఏముంటాయో తెలియక వారి బాధలు ఎవరికి చెప్పుకోలేక లబోదిభోమంటూ రోడ్డు వస్తే లేక ఎటువంటి రవాణా సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతూ ఉంటే అటు కార్పొరేషన్ అధికారులు ఇటు రెవెన్యూ యంత్రాంగం పట్టినట్లు చూస్తూ ఉండడం చాలా హాస్యాస్పదం.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వారికి రవాణా సౌకర్యం మరియు మెయిన్ రోడ్డు నుండి జగనన్న కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్బంగా వారు తెలియజేశారు లే జగనన్న కాలనీలో నివసించే ప్రజలందరినీ ఏకం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిఐ జిల్లా కార్యదర్శి కొడవటికంటి నాగరాజు మరియు కడప నగర నాయకులు రమేష్, సుబ్బరాయుడు , మల్లారెడ్డి, రవి, లక్ష్మీదేవి, నాగ మునెమ్మ, రమాదేవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రైతులందరికీ సాగునీరు అందిస్తాం







**-సీజనల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి**
**-రైతులు నీటిని వృధా చేయరాదు**
**-రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి**

నంద్యాల ప్రతినిధి. జూలై 12 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునూరు అందించి రైతుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు రాష్ట్ర న్యాయ, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆధ్వర్యంలో(ఖరీఫ్: 2025-26), జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎండి ఫరూక్ లు మాట్లాడుతూ.... ఖరీఫ్, 2025-26, సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునీరు అందించి వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఏదైతే ఈ సీజన్ కు ఇవ్వవలసిన నీరు కేసీ కెనాల్, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగా ప్రాజెక్టుల ద్వారా మిగతా ప్రాంతాలలో ఎక్కడెక్కడ నీరు వదలాలి అనే విషయాలపై సుదీరంగా చర్చించడం జరిగిందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు... రైతులు సూచనల మేరకు ఈరోజు అర్ధరాత్రి నుంచి ఎస్ఆర్బిసి, కెసి కెనాల్, తెలుగు గంగా మిగతా ప్రాజెక్టులన్నింటికీ నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న రైతులందరూ ఉన్న నీటిని వృధా చేయకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి వచ్చే రబి సీజన్ వరకు నీరు ఉండే విధంగా రైతులు అవసరమైన పంటలను సాగు చేయాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు వస్తున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు సీజనల్ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే పార్టీ అన్నారు. భగవంతుని దయవల్ల 20 రోజులు ముందుగానే నీటిని విడుదల చేయడం జరుగుతుందని గత 15 సంవత్సరాల నుంచి ఎప్పుడు ఇలా జరగలేదన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి ముందస్తు ఆలోచన వల్ల రైతులకు నీరు వదిలే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నేడు ఐఎ బి సమావేశంలో ముఖ్యంగా వాటర్ యూజర్ అసోసియేషన్ సభ్యులు కొత్తగా వచ్చిన తర్వాత వారి పర్యవేక్షణలోనే నీటికి సంబంధించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉండే రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రతి రైతు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారని ఇలాంటి మంచి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో రాయలసీమ ప్రాంతానికి పుష్కలంగా నీరు తెప్పించింది ఎన్టీ రామారావు గారు, తర్వాత చంద్రబాబు నాయుడు గారు అని గుర్తు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ.... నీటిపారుదలశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు సంబంధించిన నీటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నంద్యాల జిల్లాలో ఏఐబి సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతులు తెలియజేసిన సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.... ఆళ్లగడ్డ కేసీ కెనాల్ కాలువ మీద శిల్ప వెంచర్ వేసి ఇరిగేషన్ ల్యాండ్ ను దుర్వినియోగం చేయడం జరిగిందని వెంచర్ వేసిన వారిపై ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో లస్కర్ల సిబ్బంది కొరత వల్ల రైతులకు సక్రమంగా నీరు అందించలేకపోతున్నామని లస్కర్ల పోస్టులను భర్తీ చేసి సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు. ఇరిగేషన్ అధికారులు రైతులతో సోదర భావంతో మెలిగి రైతులకు సంబంధించిన నీటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సాగు నీటి సంఘాల నాయకులు, రైతులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.








## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బ్రహ్మంగారి మఠం జూలై 12 నంది పత్రిక బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లెపల్లె వద్ద రోడ్డు ప్రమాదంలో కాశి నాయన మండలం ఇటుకుల పాడు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు ఆచారి వయస్సు (70) మ ృతి చెందాడు. బ్రహ్మంగారిమఠంలో ఉన్నటువంటి కొడుకును చూసేందుకు వచ్చి తిరిగి వెళు తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది.

## మోతుకూరులో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



నంది పత్రిక వెలుగోడు: మండలం, మోతుకూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి) జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల ధరగయ్య మాదిగ అధ్యక్షతన స్థానిక ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ పతాకమునకు ఎగురవేశాడు. వాదం నాగశేషులు మాదిగ మాట్లాడుతూ"మాదిగ సామాజిక వర్గానికి న్యాయం జరగడానికి, వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ సంస్థ అహర్నిశలు పోరాటం చేస్తోంది. ప్రతి గ్రామంలో ఆత్మగౌరవ పతాకం ఎగరవేయడం మా హక్కు, ఇది చైతన్య యాత్రకు నిదర్శనం" అని అన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, మహిళలు, ఎమ్మార్పీఎస్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.

## కుక్కునూరు మండలంలోని వరద బాధితులకు సహాయ పునరావాస కార్యక్రమాలు

ఏలూరు/కుక్కునూరు,చీఫ్ బ్యూరో జూలై , 12 : నంది పత్రిక గోదావరి వరద ముంపు ప్రమాద మండలాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామంలోని వరద ముంపు బాధితులను దాచారంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద పునరావాస శిబిరానికి తరలించి, ప్రజలకు భోజన వసతి సౌకర్యాలను కల్పిస్తున్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వరద నిర్వాసితులకు వరద శిబిరంలో చక్కని వసతి సౌకర్యాలు కల్పించారు. భోజనానికి సంబంధించి నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి ని శిబిరానికి తరలించి శిబిరంలో ప్రజలకు భోజనాన్ని అందిస్తున్నారు. త్రాగునీటి ఎక్కడా కొరత లేకుండా చర్యలు తీసుకున్నారు. టాయిలెట్లు, శిబిరం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది దాచారం వరద శిబిరంలో వైద్య కేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. శిబిరంలో దోమలు లేకుండా ఫాగ్గింగ్ చేయిస్తున్నారు. దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో వరద నిర్వాసితుల సౌకర్యార్థం ప్రత్యేక మంచినీటి బోర్ ను ఏర్పాటుచేశారు. కుక్కునూరు మండలంలోని అన్ని గ్రామాలలో వరద ప్రమాద హెచ్చరికపై టాంటాం చేస్తూ, మండలంలోని ప్రజలు గోదావరి నదిలోకి చేపల వేటకు వెళ్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. జిల్లా సర్వే అధికారి అన్సారీ, తహసీల్దార్ కె. రమేష్ కుమార్, రెవిన్యూ, పౌర సరఫరాలు, పంచాయతీ రాజ్, అర్ డబ్ల్యూ ఎస్., తదితర శాఖల సిబ్బంది పునరావాస కార్యక్రమంలో పాల్గొన్నారు.


## "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" అంటూ వెలుగోడులో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం..



నంది పత్రిక వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారి ఆధ్వర్యంలో శనివారం వెలుగోడు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి "బాబు షూరిటీ %--% మోసం గ్యారంటీ" అనే నినాదంతో ప్రాధాన్యతనిచ్చారు. ఈ సందరరేగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను మోసం చేస్తూ వాగ్దానాలను గాలికొదిలేసింది. ఈ మోసాన్ని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, నియోజకవర్గం నలుమూలల్లో బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశించాం" అని తెలిపారు.అలాగే, మండలంలో పార్టీ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి,గ్రామగ్రామానికి ప్రచారం కొనసాగించాలన్న సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో శిల్పా భువనేశ్వర్ రెడ్డి,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, శిల్ప అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఈ సమావేశం, రాబోయే రోజుల్లో రాజకీయ ప్రణాళికలకు దిశానిర్దేశం చేసింది.

## మతోన్మాదులపై ఎఫ్ ఐ ఆర్ కేసు నమోదు

**పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కుప్పం ఎస్ఐ బాబు**





చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) జూలై 12, కుప్పం : కుప్పం పట్టణం, కమతమూరు వద్ద న్యాయవాది హరిత ప్రార్థన భవనం లోకి మతోన్మాదులైన రాజేంద్ర, శివ, శేఖర్ అక్రమంగా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసి ప్రార్థన భవనంలో ఉన్న కుర్చీలన్నీ ధ్వంసం చేశారు. అలాగే ప్రార్థన భవనం గోడలో జైశ్రీరామ్, ఆర్ఎస్ఎస్ అని రాస్తూ... తక్కువ కులం అంటూ విమర్శించారని హరిత ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదులైన రాజేంద్ర, శివ, శేఖర్ వారితోపాటు 100 మంది అల్లరి మూకలను ప్రార్థన భవనం వద్దకు తెప్పించుకొని భయభ్రాంతులకు గురి చేశారని న్యాయవాది హరిత వాపోయారు. బూతు మాటలతో తిడుతూ... హేళనగా మాట్లాడుతూ ... మతపరమైన విద్వేషాలు రెచ్చగొడుతూ తెల్ల బట్టలు వేసుకోండి అని మహిళల పట్ల హేళనగా మాట్లాడడం చాలా దారుణమని హరిత ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం న్యాయవాది హరిత, వారితోపాటు క్రైస్తవ పెద్దలు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయమని డి.ఎస్.పి పార్థసారథిని కోరారు. డీఎస్పీ పార్థసారథి సానుకూలంగా స్పందిస్తూ... ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తామని తెలిపారని పేర్కొన్నారు. అనంతరం కుప్పం పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ బాబు శుక్రవారం సాయంత్రం రాజేంద్ర %యా%1, శివ %యా%2, శేఖర్ %యా%3 గా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ ఐ ఆర్ నెంబరు : 163/ 2025, సెక్షన్ 299, సెక్షన్ 329(4), 324 (4) సెక్షన్ 79 పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## ఇళ్ల పట్టాల పంపిణీకి అర్హుల జాబితా సిద్ధం చేయండి

**రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై రెవెన్యూ అధికారులతో సమీక్ష**



నిమ్మాడ: చీఫ్ బ్యూరో జులై 12 నంది పత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీకి స్థలాన్ని సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ అంశాలపై నందిగాం మండలంకు సంబంధించి , పలాస,టెక్కలి మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రస్తుతం గ ృహ నిర్మాణ లే అవుట్లు లో ఎంతమంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొన్నది, నిర్మాణం జరపవలసిన లబ్ధిదారుల వివరాలు అధికారులను ప్రశ్నించగా నందిగాం మండలంలోని లే అవుట్ లో 1453 గ ృహాలు అర్హులకు మంజూరు చేయగా 236 మంది లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం జరపగా, 1021 ఇళ్ల స్థలాలు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు.ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సొంతింటి కల సాకరానికి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయాలని ద ృఢనిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను సమగ్ర ప్రణాళికతో, జాబితాను సిద్ధం చేయాలని టెక్కలి, పలాస రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎం.క ృష? మూర్తి, వెంకటేష్ లను ఆదేశించారు. త్వరలో పంపిణీకి చేసేందుకు వీలుగా అర్హుల జాబితాను తయారు చేయాలని చెప్పారు. ఇళ్ల స్థలాల లే అవుట్ లను స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. నిర్దిష్ట ప్రణాళికా బద్ధంగా ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు క ృష్ణమూర్తి, వేంకటేష్, సంబంధిత తాసిల్దార్ లు పాల్గొన్నారు.



## వెలుగోడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది..



నంది పత్రిక వెలుగోడు: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిఆదేశాల మేరకు, వెలుగోడు పట్టణ టీడీపీ అధ్యక్షులు మోమిన్ రసూల్ గారి నేత ృత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా డోర్ టు డోర్ ప్రచారం.కొనసాగుతోంది.శనివారం105,102వ బూత్ లలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలోబూత్ ఇంచార్జ్అజ్మతుల్లా, ఐటీడీపీ నాయకులు హుస్సేన్ సాహెబ్, సయ్యద్, కరిముల్లా,ఆసిఫ్, ఇంతియాజ్,బూత్ ఇంచార్జ్ ఆకుల గిరిబాబు,రాము,కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెంచడం, సమస్యలపై స్పందన చూపడం, సంక్షేమ పథకాల అమలును సమీక్షించడంతో పాటు పార్టీ బలోపేతమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మోమిన్ రసూల్ తెలిపారు.



## ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు... విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు

ఏపీలోని 5 నగరాలు 'స్వఛ్ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వఛ్ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వఛ్ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది.

# కెసి కెనాల్ (కర్నూలు-కడప కెనాల్) రాయలసీమ ప్రాంతానికి జీవనాడి





**పాములపాడు జులై 12 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు మరియు కడప జిల్లాలకు సాగునీరు అందించే ఒక ముఖ్యమైన కాలువ. దీని గురించి పూర్తి వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

**చరిత్ర మరియు నిర్మాణం:** ఆదిలో రవాణా కోసం: కెసి కెనాల్‌ను 1847లో డచ్ సంస్థ కర్నూలు-కడప మధ్య సరుకు రవాణా కోసం తవ్వించింది. ఇది కర్నూలు నది బేసిన్ నుంచి పెన్నార్ నది బేసిన్‌కు నీటిని తరలించే కాలువగానూ గుర్తింపు పొందింది. ఆంగ్లేయుల కాలంలో అభివృద్ధి: ఆంగ్లేయుల కాలంలో 1863 మరియు 1870 మధ్య కాలంలో దీనిని సాగునీటి మరియు నావిగేషన్ కాలువగా నిర్మించారు. మొదట ఇది నావిగేషన్ కోసం ఉద్దేశించబడింది, అయితే 1933లో నావిగేషన్ ఆపివేయబడి పూర్తిగా సాగునీటికి మార్చబడింది. నదుల అనుసంధానం: ఇది తుంగభద్ర మరియు పెన్నార్ నదులను అనుసంధానించే మొట్టమొదటి నదుల అనుసంధాన ప్రాజెక్టులలో ఒకటిగా గుర్తించబడింది ప్రారంభ స్థానం: ఇది తుంగభద్ర నదిపై కర్నూలు సమీపంలోని సుంకేసుల ఆనకట్ట నుండి ప్రారంభమవుతుంది. ఆధునికీకరణ: 1996-2004 మధ్య కాలంలో %వి%2000 కోట్లకు పైగా వ్యయంతో దీనిని ఆధునీకరించారు. 2009లో వచ్చిన వరదల కారణంగా కాలువ దెబ్బతినడంతో, సింప్ పథకం కింద %వి%560 కోట్లతో మరమ్మతులకు ప్రతిపాదనలు పంపారు.

**లక్షణాలు మరియు ప్రయోజనాలు:** ఆయకట్టు: కెసి కెనాల్ అధికారిక ఆయకట్టు 2 లక్షల 65 వేల 628 ఎకరాలు. తుంగభద్రలో నీటి లభ్యతను బట్టి అనధికారికంగా ఏటా 4 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది తాగునీరు: ఉమ్మడి కర్నూలు, కడప జిల్లాల్లో 194 గ్రామాలకు తాగునీరు కూడా అందిస్తోంది. సామర్థ్యం: దీని ప్రవాహ సామర్థ్యం 3 వేల 850 క్యూసెక్కులు. నదుల అనుసంధానం: ఈ కాలువ నిప్పులవాగు, గాలేరు, కుందేరు, పెన్నార్ వంటి సహజ ప్రవాహాలతో లాక్-ఇన్-సుల, సంతజుటూరు ఆనకట్ట, రాజోలి ఆనకట్ట, ఆదినిమ్మయపల్లి ఆనకట్ట వంటి నియంత్రణ నిర్మాణాల ద్వారా అనుసంధానించబడింది. సామాజిక-ఆర్థిక అభివృద్ధి: ఇది సాగునీటి సామర్థ్యాన్ని మరియు ఆహార ధాన్యాల ఉత్పత్తిని మెరుగుపరచడానికి సహాయపడింది, దీని ఫలితంగా ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక అభివృద్ధి జరిగింది. కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలో నీటి కొరతను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.అంతర్జాతీయ గుర్తింపు: కర్నూలు-కడప కాలువకు 'ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్' ద్వారా ప్రపంచ వారసత్వ నీటిపారుదల కట్టడంగా అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

**ప్రస్తుత సమస్యలు మరియు వివాదాలు:** నీటి లభ్యత: కృష్ణా? నది ఉపనది అయిన తుంగభద్ర నది నుండి సాగునీటిని తీసుకునేందుకు ఉద్దేశించిన కాలువ ఇది. అయితే, కెసి కెనాల్‌కు కృష్ణా? నది జలాల్లో వాటా లేదని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా? నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాసింది. కెసి కెనాల్‌కు తుంగభద్ర జలాశయం, తుంగభద్ర నది నుంచి మాత్రమే నిర్దేశిత పరిమాణంలో నీటిని విడుదల చేయాలని కోరింది.ఆధునీకరణలో నాణ్యత లోపం: కొన్ని ప్రాంతాల్లో కాల్వ ఆధునీకరణ పనుల్లో నాణ్యత లోపించడంతో లైనింగ్ దెబ్బతిని, కట్టలు కోతలకు గురయ్యాయి.కరా?టక జలచౌర్యం: తుంగభద్ర డ్యామ్‌లో కేసీ కెనాల్ కోటా కింద దక్కాల్సిన జలాలు మన రాష్ట్ర సరిహద్దు చేరకుండా కరా?టక జలచౌర్యానికి పాల్పడుతోందని ఆరోపణలున్నాయి.నిధుల కొరత: కాల్వల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారైంది.జోలదరాశి రిజర్వాయర్: కేసి కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా కర్నూలు జిల్లా కోయిలకుంట్ల మండలం జోలదరాశి వద్ద కుందూ నదిపై 0.80 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి ప్రతిపాదనలు జరిగాయి. కెసి కెనాల్ రాయలసీమ ప్రాంతానికి ఒక జీవనాడి వంటిది, ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి మరియు తాగునీటి సరఫరాకు ఎంతో తోడ్పడుతుంది.

# 11వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి



**పోరుమామిళ్ల జూన్ 12 నంది పత్రిక** జననం: 31-05-1983 మరణం: 12-07-2014 స్థలం: టేకూరు గ్రామం, పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల మండలానికి చెందిన విశిష్ట దళిత నేత, సీనియర్ నాయకుడు ముత్యాల చిన్న రాయుడు గారి జేష్ట పుత్రుడు, యువ నాయకుడు ముత్యాల ప్రేమ్ కుమార్ గారు 11 సంవత్సరాల క్రితం ఇదే రోజు మాకు దూరమయ్యారు. ఆయన చిన్ననాటి నుంచీ వినయంగా, ఓర్పుగా, ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ జీవించారు. కుటుంబానికి అండగా, మిత్రులకు ఆప్తాంధవంగా నిలిచారు. సమాజానికి సేవ చేయాలనే తపన ఆయన ఆలోచనల్లో ప్రతి రోజూ కనిపించేది. ఈ వర్ధంతి సందర్భంగా తల్లిదండ్రులు, బావగారు, అక్కగార్లు, మేనకోడళ్ళు, మేనల్లుళ్లు, మేనల్లుళ్లు, బంధుమిత్రులు మరియు టేకూరు గ్రామ ప్రజలు కలిసి ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ, గుండెల్లో చిరస్థాయిగా నిలుపుకున్నారు. అతని ప్రేమకు, వ్యక్తిత్వానికి ఇదే మా నివాళి...

# సీపీఐ 25వమహాసభలుజయప్రదం చేయాలి బీ సీపీఐ



**పోరుమామిళ్ల జూన్ 12. నంది పత్రిక** ఈనెల 22,23,24 వ తేదీలలోకడప జిల్లా బద్వేలు పట్టణంలోజరిగేజిల్లా 25 వ మహాసభలను జయప్రదం చేయాలని పోరుమామిళ్ల మండల సమితికార్యదర్శిరవికుమార్,సహాయ కార్యదర్శులు కేశవ,పిరోజ్ లు తెలిపారు. పోరుమామిళ్ల పట్టణం లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి కై బద్వేల్ లో జరుగుతున్న 25వ జిల్లా మహాసభ ను నిర్వహిస్తున్నా రన్నారు.ఈమహాసభలకు కార్మికులు,ప్రజాసంఘాలనేతలుతమవంతుగా సహకారాన్ని అందించి,విజ యవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరుపాల్గొనివిజయవంతంచేయాలన్నారు. ఈమహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ? కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య,జగదీష్, శివారెడ్డి, కడపజిల్లా కార్యదర్శి గాలి చంద్ర,రాష్ట్ర, జిల్లా,మండలాల కార్యకులు, ప్రజాసంఘాల నేతలు హాజరుకానున్నార్నారు.అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధి అవకాశాలకు అనువైన కోర్సులు ప్రతిపాదనలు పంపండి





## కమిటీ సభ్యులకు ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**నిమ్మాడ చీఫ్ బ్యూరో జులై 12 నంది పత్రిక** టెక్కలి నియోజక వర్గ పరిధిలో కోటబొమ్మాళి మండల కేంద్రంలో గతంలో మంజూరైన డిగ్రీ కళాశాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. టి గోవిందమ్మ, కె.సూర్యప్రసాద్ రావుతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు అనువైన కోర్సులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి వివేదిక పంపాలని సూచించారు. పలు అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయంకు అనుసరించి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.అలాగే కళాశాలకు అనువైన భవన సముదాయం, విశాలమైన స్థలం ఉన్నట్లు ప్రతిపాదనలో పొందు పరచాలని కమిటీ సభ్యులైన వీద్దరికి సూచించారు. త్వరితగతిన తరగతుల ప్రారంభం అయ్యేవిధంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని సూచించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరణ నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. ప్రధానంగా గతంలో మంజూరు చేసిన నివాసాలకు బిల్లు మంజూరు కాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వినతులు అందజేశారు.అదేవిధంగా గత ప్రభుత్వం అర్హత ఉన్న పింఛన్ల తొలగించారని పలువులు మంత్రి దృష్టికి తీసుకు రాగా త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# "మధ్యవర్తిత్వంపై న్యాయవిజ్ఞాన సదస్సు:



**కడపచీఫ్ బ్యూరో జులై 12 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా ఎస్.శాంతి, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి కం ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఇంచార్జ్ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు మరియు కె.ప్రత్యూష కుమారి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు 12 తేదీన పానెల్ న్యాయవాదులచే "మధ్యవర్తిత్వంపై" కడప కోర్టు ప్రాంగణం ఫ్యామిలీ కోర్టు దగ్గర న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వము యొక్క ప్రాముఖ్యతను తెలిపారు . మధ్యవర్తిత్వం అంటే ఒక మధ్య మతి తన నైపుణ్యంతో కక్ష దారుల సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రత్యేక ప్రక్రియ, మధ్యవర్తి కక్షిదారులకు తమ సమస్యలను తానే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రక్రియ, మధ్యవర్తి అంగీకార పత్రంలో షరతులను కక్షిదారులకు వివరించి ఖరారు చేసి కుష్టంగా స్పష్టంగా సంపూర?ంగా ఉండే ఒప్పంద పత్రాన్ని తయారుచేస్తారని, ఇది పూర్తిగా అంతరంగికమైన ప్రక్రియ ఇది పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఆదేశిక నియమాలు అంటూ ఏమీ లేవు మొదలగు అంశాలను వివరించారు. అనంతరం మధ్యవర్తిత్వం సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది హసీనా, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వినయ్ కుమార్, పారా లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, శ్రీనివాసరావు, నిర్మల మరియు ప్రజలు పాల్గొన్నారు.



# మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



**జమ్మలమడుగు జులై 12 నంది పత్రిక** మాల మహానాడు, జి చెన్నయ్య వర్గం, కడప జిల్లా,అధ్యక్షులు, శేషధి భాస్కర్ ఆధ్వర్యంలో, జమ్మలమడుగు నియోజకవర్గము, నందు, మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక, సందర్భంగా, కడప జిల్లా అధ్యక్షులు, శేషధి భాస్కర్ మాట్లాడుతూ, జమ్మలమడుగు నియోజకవర్గంలో, దళితులకు ఎలాంటి సమస్యలు ఉన్న, ఏ అధికారులైనా సమస్యల పట్ల పలకకుండా ఇబ్బందులకు గురిచేసిన మా యొక్క దృష్టికి వస్తే కచ్చితంగా మీ సమస్యను ఎదుర్కొనే దానికి సిద్ధంగా ఉంటామన్నారు ముఖ్యంగా నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైనటువంటి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు చెన్నయ్య సార్ వర్గానికి ఎక్కడా చెడ్డ పేరు తీసుకురాకుండా , మన దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యను ఎదుర్కొనే దానికి సిద్ధంగా ఉండాలన్నారు చాలామంది నిరుపేదలు ఉన్నారు ఎంతో బాధతో ఆవేదనతో వచ్చిన వారికి మనము ముందుండి సహాయం చేయాలన్నారు, అన్యాయం జరిగిన చోట ప్రశ్నించడమే మా అజెండా, ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ మీద అవగాహన కలిగి నడుచుకోవాలన్నారు , అధికారులను ఎంతటి వారినైనా గౌరవించుకోవాలన్నారు మన దగ్గరకు వచ్చిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం చేసే దానికి సిద్ధంగా ఉండాలన్నారు , కడప జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మండలంలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారు ,ప్రతి ఒక్క ప్రైవేటు స్కూలు యాజమాన్యంపై చర్యలు లేవన్నారు లక్షలు సంపాదిస్తున్నారు బుక్స్ ఐడి కార్డు అత్యధికంగా ఫీజులు మరియు వ్యాన్ ఫీజులు వసూలు చేస్తున్నారు కనీసం విద్యార్థులకు మైంటెన్స్ స్కూల్లో గ్రౌండ్ ఉండదు బాత్రూలు ఉండవు లేటిన్ రూములు ఉండవు ఏమాత్రం లేని స్కూల్ జిల్లాలో ఎన్ని ఉన్నాయి, ప్రతి ఒక్క ఫిర్యాదులు వస్తున్న పక్కన వేసి చూసి చూడనట్లు ఉన్నటువంటి అధికారులు ఒక్కరోజైనా పలానా స్కూల్ మీద రైడ్ చేసామా చర్యలు తీసుకున్నాము అనేటువంటి సందర్భే ఏమైనా జిల్లాలో ఉందా విద్యార్థుల తల్లిదండ్రుల రక్త మాంసములు తింటున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు ఎక్కడ డీఈఓ గారు ఆర్ జె డి గారు , మైదుకూరులో , ప్రతి ఒక్క ప్రైవేట్ స్కూల్లో పబ్లిక్ గా బుక్స్ అమ్ముతున్నారు , ప్రజా సంఘ నాయకులు ఏదైనా ఫిర్యాదు చేస్తే చందా ఇవ్వలేదని ఫిర్యాదు చేశారని మాపై బురద జల్లడము , విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారు డబ్బులు అత్యధికంగా తీసుకుంటున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము , యూకేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు దోచుకుంటున్నారు , ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటున్న అధికారుల్లారా చర్యలు ఎక్కడ పెద్ద పెద్ద స్కూలు యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న అధికారులు , ఈ విషయంపై గౌరవ కలెక్టర్ గారి ద దృష్టికి తీసుకొని వెళతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిస్తున్నాను , ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కట్టుబడి ఆయన సూర్తితో ముందుకు వెళ్లాలన్నారు అంబేద్కర్ ఒక్క మాల మాదిగలకు మాత్రమే కాదు యా వత్తు భారతదేశ ప్రపంచానికి అందరికి అంబేద్కర్ అందరివాడు అని తెలుసుకోవాలన్నారు

# భక్తుల సందడితో కిట కిట లాడిన శ్రీ మద్దిలేటి స్వామి ఆలయం.



**బేతంచెర్ల జులై 12 ( నందిపత్రిక )** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసిన ప్రముఖ వైష్ణ?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహా స్వామి దేవ స్థానం లో వెలసి ఉన్న శ్రీ మద్దులేటి స్వామిని శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మ వార్లను సుదూర ప్రాంతాలనుండి ఆశాఢ మాసం మూడవ శనివారంను పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు కదలివచ్చి వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడం వల్ల దేవాలయ పరిసర ప్రాంతమంతయు సందడి వాతావరణ మయ్యింది. స్వామి అమ్మ వార్ల దర్శనమునకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉపసకమిషనర్ %ఉ% శ్రీ మద్దులేటీ స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి డి రామాంజనేయులు, ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనంనకు హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## వరద ప్రభావం తగ్గే వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



**ఏలూరు,చీఫ్ బ్యూరో జులై, 12 : నంది పత్రిక** జిల్లాలో వరద తగ్గేవరకూ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలంలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకుం టున్నారు. వరద ముంపు మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలందరికీ వరద ముంపు ప్రమాదంను తెలియజేసి, వెంటనే వరద సహాయ పునరావాస కేంద్రాలకు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వరదల కారణంగా ఒక్కరికీ ప్రాణ, ఆస్తి నష్టాలు వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరద సహాయక చర్యలను చేపట్టి, పర్యవేక్షించేందుకు నియమించిన మండల ప్రత్యేక అధికారులు ఎక్కడా ఏ పొరపాటు జరగకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరద ప్రమాద మండలాల్లోని ప్రజలు నదిలోకి చేపలు పట్టేందుకు వెళ్లకుండా చూడాలన్నారు. నిండు గర్భిణీలను దగ్గరలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించా లన్నారు. పునరావాస కేంద్రాలలో జెనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీటి కి ఇబ్బంది లేకుండా అవసరమైన ట్యాంకర్లను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పునరావాస కేంద్రంలో వంట సామగ్రి, నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి అంటువ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే కల్వర్టులు, కాజ్ వే లు, రహదారులను ముందస్తుగా మూసి ఉంచడంతోపాటు ప్రజలు ప్రయాణించకుండా ఆ ప్రాంతాలలో సిబ్బందిని నియమించాలన్నారు. వరదల కారణంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వరద ముంపు ప్రాంతాలకు చేరుకున్న రాష్ట్ర విపత్తు నివారణ దళం





**వరద పునరావాస కార్యక్రమాలలో అధికార యంత్రాంగం**
**కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వరద ప్రభావిత గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న అధికారులు**

కుక్కునూరు(వేలేరుపాడు,) చీఫ్ బ్యూరో జూలై , 12 నంది పత్రిక: జిల్లా గోదావరి వరద ఉధృతి దృష్ట్యా సహాయ చర్యల నిమిత్తం రాష్ట్ర విపత్తు నివారణ దళం ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు చేరుకుంది. కుక్కునూరు మండలానికి 35 మందితో కూడిన బృందం, వేలేరుపాడు మండలానికి 35 మందితో కూడిన బృందం అత్యవసర సమయాలలో తమ సేవలందించేందుకు చేరుకున్నాయి. వరద ప్రభావిత గ్రామాలలోని ప్రజలను వరద పునరావాస కేంద్రాలకు అధికారులు తరలిస్తున్నారు. వరద సహాయ పునరావాస కేంద్రాలలో ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో, రుచికరమైన భోజనం అందించడం జరిగిందని జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి చెప్పారు. దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద సహాయ పునరావాస కేంద్రంలోని ప్రజలకు శనివారం బోజనాలను జిల్లా పరిషత్ సీఈఓ మరియు రెవిన్యూ సిబ్బంది దగ్గరుండి వడ్డించారు. పునరావాస కేంద్రంలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. వరద ముంపు ప్రభావం తగ్గేవరకూ ప్రజలను పునరావాస కేంద్రాలలో ఉంచడం జరుగుతుందన్నారు. పునరావాస కేంద్రంలో ప్రజలు అధిక సంఖ్యలో ఉంటున్న కారణంగా పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ను ఇస్తున్నారు.

ఎక్కడా చెత్త లేకుండా, మురుగునీరు నిల్వ లేకుండా శుభ్రం చేస్తున్నారు. కుక్కునూరు మండలంలోని ముంపు ప్రమాదం ఉన్న గ్రామాలలోని ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కుక్కునూరు మండలంలోని అన్ని శాఖల అధికారులు వరద సహాయ పునరావాస కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. గొమ్ముగూడెం నుండి 170 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

రేపాకగొమ్ము గ్రామ ప్రజలకు వరద ముంపు ప్రభావంను తెలియజేసి పునరావాస కేంద్రాలకు రావలసిందిగా జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, డి.ఆర్.డి. ఏ. పీడీ ఆర్. విజయరాజు లు విజ్ఞప్తి చేసి, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# టిప్పర్ ఢీ




దువ్వూరు మండలం జులై 12 నంది పత్రిక పోలీస్ స్టేషన్ పేరు:దువ్వూరు పోలీస్ స్టేషన్ ఘటన తేదీ %డ% సమయం: 12.07.2025, ఉదయం 6:00 గంటలకు ఘటన స్థలం:లిలి హైవే ధాబా సమీపంలో, ఎన్.హెచ్%--%40 (కర్నూలు నుండి కడప హైవే), దువ్వూరు మండలం, కడప జిల్లా ఫిర్యాదు సమయం:లి అదే రోజు మధ్యాహ్నం 12:30 గంటలకునల్లమగారి నాగలక్ష్మి, వయస్సు: 21 సంవత్సరాలు, డబ్ల్యూ/ఓ మద్దూరి రామాంజనేయులు, కులం: రాజక, వెలవలి గ్రామం, రాజుపాలెం మండలం, కడప జిల్లా, ఫోన్: 8106238147

**మృతుడు వివరాలు** పేరు: నల్లమగారి బాల నాగయ్య, వయస్సు: 43 సంవత్సరాలు, లితండ్రి పేరు: పెద్ద నాగన్న నివాసం: వెలవలి గ్రామం, రాజుపాలెం మండలం, కడప జిల్లా, లిసంబంధం: ఫిర్యాదుదారి తండ్రి

**ఘటన వివరాలు** 12.07.2025 ఉదయం 6:00 గంటల సమయంలో, రాజుపాలెం మండలంలోని వెలవలి గ్రామానికి చెందిన నల్లమగారి బాల నాగయ్య (మృతుడు) మరియు అతని మరిది మద్దూరి హుస్సైనయ్య బైక్ నెంబర్ %ూ్రా40 జు+ 2737 (ఎూ ాబజూవతీ ఞూ%) పై వెలవలి నుండి మైదుకూరు వైపు బయలుదేరారు. బైక్‌ను మద్దూరి హుస్సైనయ్య నడుపుతుండగా, బాల నాగయ్య పిలియన్ రైడర్‌గా ఉన్నారు. వారు దువ్వూరు మండలంలోని హైవే ధాబా సమీపానికి చేరుకోగానే, లి%ూ్రా39 ృ% 1107లి నంబర్ గల టిప్పర్ లారీని లిఅంకిరెడ్డి గంగాధర్ రెడ్డిలి అనే డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా, రాంగ్ సైడ్‌లో నడిపి బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికిలి తరలించబడ్డారు. చికిత్స పొందుతున్న సమయంలో నల్లమగారి బాల నాగయ్యలి మృతి చెందారు. మద్దూరి హుస్సైనయ్యకు రక్త గాయాలు అయ్యాయి.

**కేసు నమోదు** ఈ సంఘటనపై మృతుడు నల్లమగారి బాల నాగయ్య కుమార్తె నల్లమగారి నాగలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు దువ్వురు పోలీస్ నందు కేసు నమోదు చేయడం జరిగింది..

# రుతుపవనాల.... దాగుడుమూత

**మందగించిన ముందస్తు వర్షాలు!**
**అయోమయంలో రైతులు..!**
**ఈ మాసంలోనైనా గట్టి వానలు పడేనా..?**
**మొక్కజొన్న,పత్తి, రైతులు వర్షం కోసం ఎదురుచూపులు!!**



మైలవరం జులై 12 నంది పత్రిక కార్తెలన్నీ పోయ, విత్తనాల ఏకాదశి పోయే, మే జూన్ నెలల్లో దుక్కులు దున్ని విత్తనం వేయడానికి సన్నద్ధం చేసి వర్షాల కోసం ఎదురు చూసే పరిస్థితి. తడి లేని పొలాలు, పచ్చగడ్డి లేని గట్టు, మేత లేక బక్కచిక్కిన పశువులు. అన్నీ చినుకు కోసం చూస్తున్నాయి.సాగునే నమ్ముకున్న రైతుల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు మొదలైంది. వర్షం ఎప్పుడొస్తుందో అంచనా వేయలేకపోతున్నారు శాస్త్రజ్ఞులు. ఈ పాటికి డెబ్బై శాతం కంది, పత్తి, జొన్న వేయాల్సిన పొలాలు వర్షపు చినుకు కోసం పరితపిస్తున్నాయి. విత్తిన విత్తనాలు ఇంకా మొలకెత్తడం లేదని, అదును దాటిపోతోందనే భయం పట్టుకుంది. తొలకరిలోనే వరుణుడు మొహం చాటేశాడు. ఫలితంగా కడప జిల్లాలో పంటల సాగు ఆశించినంత లేదు.జులై 1 నుంచి 30 మధ్య సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. జూన్ నెలలో 55 శాతం మేర వర్షపాత లోటు నమోదైంది. జూన్ చివరి వారంలో చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. ఉమ్మ డి అన్నమయ్య జిల్లాలోని పలుమండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 20 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. కేవలం 10 మండలాల్లోనే సాధారణ వర్షపాతం నమోదైందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మొత్తంగా గత ఏడాది నైరుతి ప్రవేశించినప్పటి నుంచి అంటే జూన్ 1 నుంచి అవి నిష్క్రమించే సెప్టెంబరు 30 వరకు జిల్లాలో అధికంగా వర్షం కురిసింది. ఈ ఏడాది జూన్ మాసంలో 38 శాతం లోటు వర్షపాతం నమోదైంది. నిరుడు రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం ముగిసే నాటికి అధిక వర్షపాతం నమోదు అయింది. కాగా ఈ ఏడాది రుతుపవనాలు అంచనాలకు ఏమాత్రం అందడం లేదు. దేశంలో నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయి. వచ్చిన తర్వాత కూడా వేగంగా విస్తరించకుండా ఒకచోటే ఉండిపోయింది. పదిరోజుల పాటు వాటి కదిలికల్లో ఏమాత్రం మార్పు కనిపించలేదు. ఆతర్వాత తిరిగి పుంజుకుని ఉత్తరాదికి వ్యాపించాయి. దీంతో మధ్య వాయువ్య భారతంలో కుంభవృష్టి వర్షాలు కురిశాయి. జూలై 8 నాటికి దేశంలోని వాయువ్య భారతానికి చేరుకోవాల్సివుండగా ముందుగానే ఆప్రాంతాలకు వర్షాలు విస్తరించాయి. అయితే ఉత్తరాది రాష్ట్రాలో కుంభవృష్టి వర్షాలు పడగా, దక్షిణాదిన మాత్రం వర్షం ఛాయలే కనిపించలేదు. ప్రస్తుతం రైతాంగమంతా జూలై మాసంపైనే ఆశలు పెట్టుకుంది. ఈ మాసంలోనైనా గట్టి వానలు పడితే పంటలపై ఆశలు చిగురిస్తాయి. జిల్లాలో ఇప్పటిదాకా పత్తి, ధనియాలు, వరి, కంది, జొన్న, మొక్కజొన్న, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం తదితర పంటల సాగు విస్తీర?ం 5 శాతం కూడా దాటలేదు. సాధారణంగా సీజన్ పార్రంభంలోనే (జూన్ మొదటి, రెండు వారాల్లోనే) వేరుశెనగ, పత్తి విత్తుతారు. కానీ, ఈసారి సీజన్ ప్రారంభంలో సమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో వేరుశెనగ, పత్తి విత్తనాలు నాటేందుకు రైతులు మొగ్గు చూపలేదు. ఇప్పటిదాకా రాష్ట్రంలో కేవలం వేల ఎకరాల్లోనే వేరుశనగ, పత్తి విత్తనాలు నాటారు. మొక్కజొన్న పంట కూడా కేవలం 1000 ఎకరాలు వేశారు. వానాకాలంలో కనీసం 10, లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తారు. కానీ ఈసారి పరిస్థితులు తారుమార య్యాయి. ఇతర పప్పు ధాన్యాలు, నూనె గింజలసాగు విస్తీర?ం కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షాకాలంలో మైనస్ 40 శాతం వర్షపాతం లోటు నమోదైంది.సాధారణ వర్షపాతం 15 సెంటీమీటర్ల కు వ్యతిరేకంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 20 సెంటీమీటర్లుకాగా, మైనస్ 21.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని పేర్కొంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రుతుపవనాలు చురుగ్గా ఉన్నప్పటికీ రాయలసీమ వ్యాప్తంగా వర్షాలుతక్కువగాఉన్నాయి. విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం లేనందున దీని ప్రభావం తగ్గుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. మరో ఐదు రోజుల్లో రాయలసీమలో అల్పపీడనం లేదని, దీంతో వర్షాలు తగ్గాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు తక్కువగా ఉన్నాయి. కోస్టల్ కరా?టక, కేరళలో పరిస్థితి భిన్నంగా ఉన్నాయి.ఇక్కడ ఎక్కువ వర్షాలు కురుస్తాయని, వారం రోజుల్లో రాయలసీమలో తెలంగాణ తుఫాను ఏర్పడుతుందని ఐఎండి శాస్త్రవేత్తలు. జూలై రెండో వారంలో పొడి వాతావరణం కొనసాగుతుండటంతో రాయలసీమ జిల్లాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈసారి రుతుప వనాలు ముందుగా వచ్చినా లాభం లేదు.జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, మైల వరం మండలాలు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నంద్యాల, కర్నూల్ కొందరు రైతులువర్షాలపై ఆధారపడి తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఉమ్మడి కడప జిల్లాలో 4..44 లక్షల ఎకరాల్లో వేరుశెనగ సాగు చేసేవారు కానీ ఇప్పటికి యాభై వేల ఎకరాలలోకూడా వేరుశెనగ విత్తనం వేయలేదు. జొన్న, సజ్జ, మొక్కజొన్న, పత్తి, శనగ, కంది వంటి ఇతర ప్రధాన పంటలకు ఇదే పరిస్థితి ఉంది. అయితే ఈ ఖరీఫ్ పంట సాధారణం కంటే తక్కువగా ఉంది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలి దండు వీరయ్య మాదిగ



కర్నూలు నంది పత్రిక..ఆంధ్రప్రదేశ్లో రెండు దశాబ్దాలుగా వర్గీకరణ లేక విద్యా, ఉద్యోగ రంగాలలో మాదిగ ఉపకులాలు తీవ్రంగా అన్యాయానికి గురైనారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజాన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ ఏ బి సి గ్రూపులుగా విభజించినది. మాదిగలకు 6.5% మాలలకు 7.5% నివేదిక ఇచ్చినది. రోస్టర్లు మాలల కంటే తక్కువ శాతం రిజర్వేషన్లు మాదిగలకు చాలా అన్యాయం. రెండు కులాలకు ఏడు శాతం ఏడు శాతం విద్యా, ఉద్యోగ రంగాలలో సమానంగా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈనెల 17వ తేదీన విజయవాడలోని హనుమంతరావు గ్రంథాలయంలోని మాదిగ అమరవీరులకు అంకితం చేస్తూ మాదిగల విజయోత్సవ సభ నిర్వహించనున్నాము. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కర్నూలులోని కలెక్టర్ కార్యాలయం నందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు సూరిబాబు,బైరాపురం రాజు, మిద్దె పోగు దేవిపుత్ర,రెడ్డి పోగు రాజశేఖర్, విహార్, రెడ్డి పోగు రామదాస్, మీసాల దాసు, మీసాల బాబు, తప్పడ మద్దిలేటి తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవం




ప్యాపిలి,జూలై 12.( నంది పత్రిక ) : కలచట్ల గ్రామం నందు వాటర్షెడ్ కమిటీ మరియు సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శనివారం రైతులతో కలిసి నాబార్డ్ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సంధర్బంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నాబార్డ్ పథకాల గురించి వివరించారు. వాటర్ షెడ్ ట్రెజరర్ రవి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా రైతులకు గ్రామీణ ప్రాంతాలకు సహాయాన్ని అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తుందని, వాటర్షెడ్ నందు పొలంలో, వాగుల యందు పనులు, సి సి ఏ ఆక్టివిటీ కింద, ఆర్ ఓ వాటర్ ప్లాంట్, ట్యాంకర్లు, వ్యవసాయ పనిముట్లు మంజూరు చేస్తారని,అలాగే జీవనోపాదుల కింద వివిధ రకాల యూనిట్లకు లోన్లు ఇవ్వడం జరుగుతుందని ,ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. సమావేశం అనంతరం మొక్కలు నాటి, రైతులతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమానికి పి ఎఫ్ ఎస్ సిబ్బంది ఇంజనీర్ రాకేష్ వర్మ మేనేజర్ సుబ్రమణ్యం , సూపర్వైజర్ ఈశ్వర్ కమిటీ సభ్యులు, రైతులు పుల్లయ్య,పెద్దయ్య, భీమన్న మొదలగువారు హాజరయ్యారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి రూ:10, లక్షల ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**తమ గోడు విన్న ఒక గంట వ్యవధిలో మెరుగైన వైద్యం కోసం రూ:10లక్షల ఎల్ వో సి మంజూరు**
**పేదల వైద్యానికి వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**
**గంటలో రూ,10 లక్షల అందజేసిన మంత్రి**



నూజివీడుచీఫ్ బ్యూరో,జూలై: 12నంది పత్రిక పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన బి,బ్రహ్మోజీరావు కుటుంబానికి రూ: 10లక్షల, ఎల్, ఓ, సి, పత్రాన్ని అందించిన మంత్రి కొలుసు పార్థసారధి,ఈ గ్రామానికి చెందిన బి,బ్రహ్మోజీరావు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో సరైన వైద్యం అందక ఆర్థికంగా బాధ పడుతున్నామని,హైదరాబాదుఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి చికిత్స కోసం, ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రి కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకురాగా, కేవలం 1 గంటలో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,10 లక్ష, రూపాయల ఎల్, వో,సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడిలా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,

# సమయపాలన లేని వృత్తి జర్నలిజం

## ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా సమాజ సేవ ఎమ్మెల్యే బొండా ఉమా జర్నలిస్టుల కుటుంబాల నుంచి భారీ స్పందన.

**విజయవాడ, చీఫ్ బ్యూరో జూలై 12:నంది పత్రిక** సమయపాలన లేని వృత్తి జర్నలిజం అని, నిద్రాహారాలు మానేసి ప్రజాసేవలో నిమగ్నమైన జర్నలిస్టులు ఆరోగ్యాన్నీ కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోండా ఉమ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఎన్నో హాస్పిటల్స్ ఉన్నప్పటికీ బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ కి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోట్లాది రూపాయల విలువైన పరికరాలు ఉన్న ఈ హాస్పటల్లో ఆదాయ ఆర్జన లో కాకుండా సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. గతంలో క్యాన్సర్ మహమ్మారి కారణంగా ఎన్నో మరణాలు సంభవించేవన్నారు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ కి ఎన్నో రకాల టెస్టులు, ఔషధాలు వచ్చాయని తెలిపారు. శరీరంలో వచ్చే లక్షణాలను బట్టి ఏ అవయవంలో అసాధారణ రీతిలోలో లక్షణం కనిపిస్తుందో దానిని నిర్ధారించడం జరుగుతుందన్నారు. మిగతా హాస్పిటల్ కన్నా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సేవా తత్పరత చాటుకుంటుందన్నారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా ఇప్పుడు ప్రెస్ క్లబ్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరగడం సంతోషకరమన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 140 రకాల వ్యాధులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు సెంట్రల్ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఉన్న ద ృష్ట్యా దాని అభివ ృద్ధికి సహకరిస్తామని తెలిపారు.



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రవణ కుమారి మాట్లాడుతూ లైఫ్ స్టైల్ కు అనుగుణముగా రోజు రోజుకి క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ క్యాన్సర్ నిర్ధారణ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రాథమికంగానే రోగ నిర్ధారణ జరిగితే క్యాన్సర్ ను నియంత్రించవచ్చని ఆమె తెలిపారు. పాఠశాలలో, కాలేజీలో విద్యాపరంగా క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించేలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ శిబిరంలో మమోగ్రాఫ్, గరాశేయ స్కానింగ్ , పాప్స్మియర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, యూనియన్ సీనియర్ నాయకులు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్ధన్ ,ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా ర వి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు ,సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు,బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు డాక్టర్ రవి కుమార్,డాక్టర్ సులోచన రాణి,డాక్టర్ సిమ్రాన్,మీడియా మేనేజర్ పార్థసారథి,క ృష?ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు శిబిరంలో విశేషంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకున్నారు.

# మళ్లీ అధికారం మనదే జగనన్న 2.0 ను చూస్తారు



## చంద్రబాబు అబద్ధపు హామీలతో గద్దెనెక్కారు కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె జులై 12 నందిపత్రిక** చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు ఆయనను గద్దెనెక్కించారాని అయితే ఏడాది కాలంలోనే చంద్రబాబు ఇచ్చినవి మోసపు హామీలని ప్రజలు గుర్తించి ప్రభుత్వాన్ని ఛీ. కొడుతున్నారని కనుక రానున్న రోజుల్లో వైసిపి తిరిగి అధికారం చేపట్టేందుకు కార్యకర్తలు అంతా సమిష్టిగా పనిచేయాలని బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు . శనివారము పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పార్టీ పరిశీలకు రాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నాయకులు చల్లా విగ్నేష్ రెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్రెడ్డి, యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన జడ్పీటిసి ఎంపిటిసి మరియు గ్రామ సర్పంచులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు.



**చంద్రబాబు చెప్పినవన్నీ సూపర్ సిక్స్ మోసాలు కాటసాని ఓబుల్ రెడ్డి** అధికారం చేపట్టే ముందు ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ సిక్స్ మోసాలు నమ్మి ప్రజలు మోసపోయారని ఏడాది పాలన కాలంలోనే తాము ఏమి కోల్పోయాము ఎలా మోసపోయేమో అని ప్రజలు చింతిస్తున్నారని రాబోయే రోజుల్లో మనమందరం కష్టపడి తిరిగి వైసీపీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి అన్నారు

**సమిష్టిగా కష్టపడి వైసీపీని అధికారంలోకి తెచ్చుకోవాలి కాటసాని రామిరెడ్డి** కార్యకర్తలంతా పార్టీ కోసం సమిష్టిగా పనిచేసి వైసీపీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని ప్రజలే మనకు గుర్తు చేస్తున్నారని కాబట్టి మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆశయం మేరకు మనమంతా పార్టీ కోసం శ్రమించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఇంత పెద్ద ఎత్తున అందరూ తరలి రావడము సంతోషించదగ్గ విషయం అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మానవతావాది, చంద్రబాబు మోసకారి అని రామిరెడ్డి అన్నారు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మానవతావాదని పేద ప్రజల కోసం సంక్షేమాన్ని అమలు చేసి రాష్ట్ర ప్రజల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అయితే చంద్రబాబు ప్రజలను మోసం చేయడమే ఒక అవకాశం గా పెట్టుకున్నారని రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో కేవలం రెండు ఎకరాల భూమి ఉన్న చంద్రబాబు ఈరోజు వేల కోట్ల రూపాయలకు అధిపతి అయ్యారని ఇదంతా ప్రజలను మోసం చేసి సంపాదించిన ధనమేనని ఇప్పుడు కూడా అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజలను నిలువునా మోసం చేస్తున్నాడని ఈ పాలనను చూసి ప్రజలు చీకుడుతున్నారని అన్నారు. కనుక మనమందరము పార్టీ బలోపేతానికి క ృషిచేసి మళ్లీ అధికారంలోకి తీసుకొని రావలసిన అవసరం ఉన్నదని, మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయినప్పుడు ఆయనలో కార్యకర్తల కోసం పాటుపడే 2.0 జగన్ను చూస్తారని రామిరెడ్డి అన్నారు.

## బీసీ సంక్షేమ సభలను విజయవంతం చేయండి

### బిసి సంక్షేమ యువజన సంఘం అధ్యక్షులు -చల్లా అనుదీప్



**ప్యాపిలి,జూలై 12.( నంది పత్రిక ) :** ఈనెల 17న విజయవాడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లకా వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభలను జయప్రదం చేయాలని యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా అనుదీప్ పట్టణంలోని తన కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబీసీలను ఒక్క తాటిపైకి తెస్తూ విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్న మహాసభలకు కేంద్ర మంత్రులతో పాటు అతీరత మహారథులు హాజరవుతున్నారని కావున ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓబీసీలను ఉద్దేశించి అన్నారు. ఓబిసిల హక్కుల సాధనకై జరుగుతున్న ఈ మహాసభలకు ఓబీసీ సోదరులంతా బాధ్యతగా పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లొ జనసేన నాయకులు కిష్టిపాడు చంద్ర,పి.వెంకటేష్, దూదేకుల మమ్మద్ రఫీ, పచ్చ చంద్రశేఖర్ యాదవ్, షేక్ ముస్తఫా ,మంగలి రాజు, బోయ తిమ్మరాజు ,కటిక రమేష్, మేకలు ఇంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం

### కోరిన కోరికలు నెరవేర్చే స్వామి.



**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. ఆలయమంతా గంటలతో ఘన ఘన మోగించారు. ఉదయాన్నే స్వామివారికి పూలాభిషేకం, తీర్థాభిషేకం ,కుంకుమార్చన అభిషేకాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తుల కోరికలు నెరవేరడంతో ప్రతి శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు.

## కోట మంజునాథ్ కు రూ,25వేల ఆర్థిక సహాయం మంజునాథ్ కు అండగా ఉంటా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

### మాట ఇచ్చారంటే చేస్తారంతే ఆయనే మంత్రి కొలుసు పార్థసారధి

### గౌహతి నగరంలో ఐ, ఐ, టి, లో సీటు సంపాదించిన చదువుల చిరంజీవి మంజునాథ్ కు మంత్రి సొంత నగదు వెచ్చించి రూ,25 వెలు ఆర్థిక సాయం చేసి ప్రోత్సహించిన ధైర్యం అందించిన మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడుచీఫ్ బ్యూరో,జులై 12:నంది పత్రిక** ఆగిరిపల్లి మండలం చొప్పర మెట్ల గ్రామానికి చెందిన కోట మంజినాథ్ ఐ, ఐ, టి, గౌహతి నగరంలో సీటు సాధించిన తండ్రి కోట రవి గత వారం మంత్రి గౌరప్రదంగా కలిసిన పిమ్మట వారిని సన్మానించి బహుమతి ఇస్తానని చెప్పిన మంత్రి ఈ రోజు మాట నిలబెట్టుకొన్న మంత్రి, మంజునాథ్ తండ్రి తెలుగుదేశం నాయకుడిగా పని చేయగా తల్లి గ ృహిణి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రభుత్వ ప్రోత్సాహంతో ఐ, ఐ, టీ, లో సీటు సంపాదించానని మంజునాథ్ తెలిపగా మంత్రి చిరంజీవిని ఆశీర్వదించి దీవించి ప్రోత్సహించిన కొలుసు పార్థసారధి, గౌహతి నగరంలో చదువుకోసం బాబు భవిషత్ కోసం కుటుంబ సభ్యులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి ధైర్యం నింపిన మంత్రి,మంజునాథ్ కుటుంబానికి అవసరం మేరకు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు,ప్రభుత్వం అందించే వివిధ విద్యా పరమైన సంక్షేమ పథకాలు త్వరలో అందేలా చేస్తానన్నారు, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,మంజునాథ్ తల్లిదండ్రులు ప్రత్యేక క ృతజ్ఞతను ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని క ృతజ్ఞతను తెలియజేసారు,

## పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన రావుల రవిచందర్ రెడ్డి



**కేసముద్రం, జులై 12(నంది పత్రిక):**ఇటీవల ప్రమాదవశాత్తు కాలి గాయంతో శస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. హైదరాబాద్ అజిత్ నగర్ లోని ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి స్వగ ృహంలో కలిసిన రవి చందర్ రెడ్డి కాలికాయం నుండి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రవిచందర్ రెడ్డితో పాటు నాయకులు ఉమా మహేశ్వర రావు, ఏకాంబరం తదితరులు రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించారు.

## పేర్ని నాని వ్యాఖ్యల ద్వారా అది మరోసారి స్పష్టమయింది: బోడె ప్రసాద్

పల్నాడు జిల్లా పర్యటనలో వైసీపీ కార్యకర్త రప్పా రప్పా అనే ప్లకార్డు పట్టుకుంటే... మీడియా సమక్షంలో దాన్ని జగన్ సమర్థించారంటే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు.

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్.

### బిఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో కెటిఆర్ సేన బలోపేతానికి కృషి.

**కేసముద్రం, జులై 12(నంది పత్రిక):** బిఆర్ఎస్ ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా కెటిఆర్ సేనను బలోపేతం చేయడం జరుగుతోందని, ఈ దిశగా కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ ని శనివారం మహబూబాబాద్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మార్గదర్శకాలతో కష్టపడి పని చేసి మళ్లీ కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యం కావాలని సూచించారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే యువతకు ఎల్లప్పుడూ తన సంపూర? సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తరుణ్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం నిత్యం పనిచేసే యువతకు అవకాశం కల్పించి గెలిపించాలని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని కోరారు.



## రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కలిగి ఉండాలి: సిఐ దస్తగిరి బాబు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 12, నంది పత్రిక** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి వుండాలని సిరివెళ్ల సి ఐ దస్తగిరి బాబు, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ ఐ వరప్రసాద్ లు తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత అలాగే ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సిరివెళ్ళ సీఐ దస్తగిరి బాబు హైవేపై ప్రయాణించే వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, అలాగే ప్రయాణ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై వరప్రసాద్ అహోబిలం బైపాస్ వద్ద ప్రయాణికులకు హెల్మెట్ అవసరం, రోడ్డు భద్రతా నియమాలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం పై, అలాగే ప్రయాణ సమయంలో పాటించవలసిన భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అలాగే అధిక ప్రయాణికులతో నడిపే ఆటోలకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు.



# ముమ్మాటికీ చుక్కా రమేష్ ది కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యే అని బిఆర్ఎస్ పార్టీ ఆరోపణ





**చుక్కా రమేష్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థికసాయాన్ని అందజేసిన రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి**

**మంత్రి సీతక్క అరాచకాలు బయటపడుతున్నాయనే భయంతోనే చుక్కా రమేష్ పైకి పోలీసులను ఉసిగొల్పారు**

**లంచాల వసూళ్లతోపాటు పేదలను దోపిడీ చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్**

ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జులై 12 : ములుగు జిల్లా చల్వాయిలో కాంగ్రెస్ సర్కారు వేధింపులకు బలైన చుక్క రమేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు. శనివారం రోజున చుక్క రమేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చుక్క రమేష్ ది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు పోలీసులను పంపి వేధించారని అన్నారు. అర్హులకు, నిజమైన పేదలకు ఇల్లు రావాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ సర్కారు ఆయనపై కక్షగట్టి ప్రాణాలు తీసుకుందని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఇప్పిస్తూ వారు ఇష్టారాజ్యంగా లంచాలు దండుకునేలా ప్రోత్సహిస్తున్న జిల్లా మంత్రి సీతక్క వసూళ్ల వ్యవహారం బయటపడుతుందని చుక్క రమేష్ పై సర్కారు కక్ష కట్టిందన్నారు. ఈ క్రమంలోనే అక్రమాలు బయటపెట్టిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పైన సీతక్క మనుషులు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. ఇలా ములుగులో జరుగుతున్న దారుణాల బయట పడుతుండడంతో సీతక్క తన అధికార బలాన్ని ఉపయోగించి చుక్కా రమేష్ ప్రాణాలు తీసుకున్నారని ఆరోపించారు. కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు పెచ్చు మీరిపోతున్నాయని ఆరోపించారు. పేదల నుంచి అడ్డగోలుగా దండుకుంటున్నారని, లేకపోతే ఇల్లు ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని, పట్టాలు ఇచ్చిన తర్వాత కూడా రద్దు చేయిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, రూ. 50 వేల నుండి లక్ష రూపాయలు లంచం ఇచ్చే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై, పేద ప్రజలపై రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కారు పోలీసులను, కాంగ్రెస్ గూండాలను ఉసిగొలుపుతోందని .రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి,ఫైర్ అయ్యారు, చుక్కా రమేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీసుల వేధింపులతో రమేష్ మరణించారు కాబట్టి ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లలో దోపిడీ, అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను పీల్చి పిప్పి చేసి వారి జేబులు గుల్ల చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా ప్రభుత్వ అధికారులే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కోరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేశారో ఒక ప్రత్యేక విచారణ బ ృందాన్ని ఏర్పాటు చేసి బయటకు తీయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇందిరమ్మ కమిటీల పేరుతో తెరలేపిన దోపిడీ రాజ్యానికి ముగింపు పలకకపోతే బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన తాము నిలిచి లంచగొండి కాంగ్రెస్ ను కోర్టు మెట్లు ఎక్కించే వరకు ఊరుకోబోమని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ సర్కారు పోలీసులను పంపినంత మాత్రాన పేదలు గానీ, బీఆర్ఎస్ కార్యకర్తలు గానీ అధైర్య పడవద్దని, ఆందోళన గురి కావద్దని, వెంటనే బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ను సంప్రదిస్తే వారు తక్షణ న్యాయ సహాయం అందిస్తారని సూచించారు. పేదల కోసం బీఆర్ఎస్ లీగల్ సెల్ పనిచేస్తుందని అన్నారు. తప్పుడు కేసులు పెట్టిన కాంగ్రెస్ నాయకులు, కేసులు ఫైల్ చేసి వేధింపులకు గురి చేస్తున్న పోలీసులకు న్యాయస్థానాల్లో కచ్చితంగా తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఇప్పటికే అనేక కేసుల్లో సర్కారుకు హైకోర్టు మొట్టి కాయలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు , ములుగు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా ప్రమాదం: ఒకరికి తీవ్ర గాయాలు

రుద్రవరం ప్రతినిధి జూలై 12 (నంది పత్రిక): రుద్రవరం మండలంలోని పెద్ద కంబలూరు మెట్ట సమీపంలో శనివారం జరిగిన ఒక దురద ృష్టకర సంఘటనలో విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తుల కథనం ప్రకారం, సిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన రంగన్న అనే వ్యక్తి విద్యుత్ స్తంభాలను ఎత్తే యంత్రం (మిషన్) తగిలి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదం శనివారం చోటుచేసుకుంది. వెంటనే స్పందించిన గ్రామస్థులు, క్షతగాత్రుడిని రుద్రవరం 108 అంబులెన్స్ ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రంగన్నకు చికిత్స అందిస్తున్నారు. అతని పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


# తపస్ జిల్లా అభ్యాస వర్గ సమావేశం నిర్వహణ.



కేసముద్రం, జిల్లా 12(నంది పత్రిక): కేసముద్రం మండల కేంద్రంలోని విసిబి కన్వెన్షన్ హాల్ లో శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అభ్యాస వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపిక ృష?ల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగు కాలాంకాలుగా విభజింపబడిన ఈ వర్గలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు, కార్యకర్త సంఘ సిద్ధాంతం అంశంపై ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాస్, సర్వీస్ రూల్స్ అంశంపై విశ్రాంత ఉపాధ్యాయులు రావుల యాదగిరి, తపస్ చరిత్ర గురించి రాగి సోమనసయ్య చారి ప్రసంగించారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన జి.ఓ.317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. పెండింగ్ బిల్లులకు నిధులు సత్వరమే విడుదల చేసి, వెంటనే పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకపల్లి పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనరసయ్య చారి, వోమ సంతోష్, నరహరి, తిరువేంకటాచార్యులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జిల్లా వాణిదేవి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు కత్తి శ్రీశైలం, సామల రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ, ముగింపు సమావేశాలకు అతిధులుగా వోలం గోవర్ధన గిరి, ఓలం వీరభద్రం, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నక్సల్స్ కు ఛత్తీస్ గఢ్ సర్కార్ వినూత్న ఆఫర్ ప్రకటన






ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జులై 12 : ఛత్తీస్ గఢ్ అడవుల్లో అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టు పార్టీ నక్సలైట్ల కోసం ఛత్తీస్ గఢ్ సర్కార్ సరికొత్త పథకాన్ని ప్రకటించింది. దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో బహుషా ఏ ప్రభుత్వం కూడా ఈ తరహా పథకాన్ని ప్రకటించిన దాఖలాలు లేకపోవడం విశేషం. జనజీవన స్రవంతిలో కలిసే నక్సలైట్లకు ప్రభుత్వాలు తాయిలాలు ప్రకటించడం కొత్తేమీ కాదు. లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం కల్పిస్తామని దేశంలోని నక్సల్స్ ప్రభావిత ప్రభుత్వాలు ప్రకటించడం మాత్రమే ఇప్పటి వరకు చూస్తున్నాం. జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ నక్సలైట్లకు వారి తలలపై గల నగదు రివార్డును వారికే ఇవ్వడం, వారిపై నమోదైన కేసుల విషయంలో కాస్త ఉదారంగా వ్యవహరించడం ద్వారా 'మాజీలు' మళ్లీ అడవులవైపు వెళ్లకుండా ప్రభుత్వాలు చూస్తుంటాయి. లొంగిపోయినవారి శాశ్వత పునారవాస చర్యల్లో భాగంగా అవసరమైనవారికి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయించిన ఉదంతాలు కూడా లేకపోలేదు. లొంగిపోయే నక్సలైట్ల పునరావాస చర్యల్లో భాగంగా తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులు కాస్త అటూ, ఇటుగా ఇవే తరహాలో ఉండడం చూశాం. కానీ ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం మాత్రం ఇందుకు భిన్నంగా వినూత్నంగా మావోయిస్టులకోసం సరికొత్త పథకాలను ప్రకటించడం విశేషం. అవేమిటంటే.. లొంగిపోయిన నక్సలైట్లకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తుందని, ఉద్యమంలో కొనసాగుతూ స్టెరిలైజేషన్ చేయించుకున్నవారు జనజీవన స్రవంతిలో కలిస్తే వారికి ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం కూడా కల్పిస్తామని ఛత్తీస్ గఢ్ హెూం మంత్రి విజయ్ శర్మ వెల్లడించారు. లొంగిపోయిన తర్వాత పునరావాస కేంద్రాల్లో ఉంటున్న యువతీ, యువకులకు అవసరమైతే సామూహిక పెళ్లిళ్లు జరిపిస్తామని ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ప్రకటించింది. నక్సలిజం చాలా మందిని వారి కుటుంబాలకు దూరం చేయడమేగాక, వాళ్లకు తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని ఛత్తీస్ గఢ్ హెూం మంత్రి విజయ్ శర్మ అన్నారు. సుక్మా జిల్లా ఎస్పీ ముందు శనివారం లొంగిపోయిన మావోయిస్టులు కాగా సుక్మా జిల్లాలో 23 మంది మావోయిస్టులు శనివారం లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లలో సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్ ను కిడ్నాప్ చేసిన ఉదంతంలో కీలకంగా వ్యవహరించిన మావోయిస్ట్ నాయకుడు లోకేష్ కూడా ఉన్నారు. గడచిన 24 గంటల వ్యవధిలోనే ఛత్తీస్ గఢ్ లో 45 మంది మావోయిస్టులు లొంగిపోయారు. నిన్న నారాయణపూర్ లో 22 మంది లొంగిపోగా, నేడు సుక్మా జిల్లాలో రూ. 1.18 కోట్ల రివార్డు గల 23 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్ గఢ్ హెూం మంత్రి విజయ్ శర్మ లొంగిపోయే నక్సలైట్ల కోసం ఇళ్లు, పెళ్లిళ్లు, ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం వంటి వినూత్న, ఆకర్షణీయ పథకాల ప్రకటన చేసినట్లు సమాచారం. బహుషా లొంగిపోయిన నక్సల్ జంటలు ఇచ్చిన సమాచారం ప్రామాణికంగా ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ఈ తరహా ప్రకటన చేసి ఉంటుందని విప్లవ ఉద్యమాల కార్యకలాపాల పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# మహబూబాబాద్ నియోజక వర్గ అభివ ృద్ధికి సహకరించాలి.

**మంత్రులకు వినతి పత్రాలు అందజేసిన ఎంఎల్ఏ మురళీ నాయక్.**





కేసముద్రం, జులై 12(నంది పత్రిక):మహబూబాబాద్ నియోజవర్గ అభివ ృద్ధికి సహకరించాలని కోరుతూ శనివారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లను హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. గూడూరు మండల కేంద్రంలోని భూపతి పేట, భీముని పాదం లైన్ తండా మీదుగా గూడూరు మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం లేక ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు, తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మంత్రి లక్ష్మణ్ కు వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఎంఎల్ఏ తెలిపారు. మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని, మారుమూల గ్రామాల్లోని ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని, పేద ప్రజల సౌకర్యార్థం నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని, గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖానగా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారని ఎంఎల్ఏ తెలిపారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్. రవీందర్ నాయక్ జిల్లా సందర్శన**

**సీజనల్ వ్యాధులపై జిల్లా ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం**

ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూలై 12 : జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్. రవీందర్ నాయక్ ములుగు జిల్లాను సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లతో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్. రవీందర్ నాయక్ మాట్లాడుతూ, దోమలను లార్వా స్టేజీలోనే నిర్మూలించాలని ,ఆశా కార్యకర్తలకు ఆంటీ లార్వా నిర్మూలన చర్యల మీద అవగాహనను పెంపొందించాలని, ఇంటింటి సందర్శన ఆశా కార్యకర్తలు చేసేటట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సూపర్వైజర్స్ పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఆరోగ్య విస్తారణ అధికారులు, సూపర్వైజర్స్ వారి వారి విధిని నిర్వర్తిస్తూ ,ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు సపోర్టింగ్ సూపర్విజన్ చేయాలని వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శించిన కావించినప్పుడు, నీటి నిల్వలు లేకుండా, నీటినిలువలపై మూతలు పెట్టుట, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని మొదలగు విషయాలపై ఇంటి యజమానులకు అవగాహనను కల్పించాలని తెలిపారు. మలేరియా- డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ అయినప్పుడు, ఆ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఫాగింగ్ను తప్పనిసరి చేయాలని, గ్రామాలలోనీ ఆర్ఎంపీ మరియు పీఎం పీస్ అర్హతకు మించి వైద్యము చేయకుండా ట్రీట్మెంట్ ప్రోటోకాల్ను పాటించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కీటక జనిత వ్యాధుల పై ప్రజలకు అవగాహనను కలిగించాలని, మలేరియా డెంగు వ్యాధుల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయకులు జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ , డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు ఏ.యం ఓ దుర్గారావు, డిపి ఏమో సాంబయ్య ఆఫీస్ సూపర్డెంట్ విజయ భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి కోశాధికారి వినోద్, సూపర్వైజర్ సురేష్ బాబు డీఈవో కిరణ్ మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



# లక్ష్మీ నరసింహ స్వామి వారిది విశిష్ట రూపం : కలెక్టర్ స్నేహ శబరీష్

**హస్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు**



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూలై 12 : మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీన ృసింహస్వామి వారిది నిలువెత్తు మానవాక ృతిలో ఉన్న 8 అడుగుల విశిష్ట రూపమని హస్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ లు అన్నారు. శనివారం కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న శబరీష్ దంపతులకు దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు పూర?కుంభంతో స్వాగతం పలికి గరాలేయంలోని లక్ష్మీన ృసింహాస్వామికి గొత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి విశిష్టత, ఆలయ పూరాణం గురించి వివరించారు. అనంతరం శేష వస్త్రాలతో సన్మానించిన అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తిరునగరి వెంకట రంగ సూరి, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు యరంగారి సురేష్, అర్చకులు పవన్కుమారాచార్యులు, రాజీవ్ నాగశర్మ, సిబ్బంది శేషు, అజయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయి

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
**వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ వీడియో కానారేన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై , 12 నంది పత్రిక: జిల్లాలలో ఎరువులకు ఎటువంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయశాఖాధికార్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువుల అందుబాటు, పంటల భీమా, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయశాఖాధికార్లతో ఆదివారం రాష్ట్ర సెక్రటేరియట్ నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా వీడియో కానారేన్స్ అనంతరం జిల్లాలో వ్యవసాయాధికార్లతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షిస్తూ జిల్లాలో రైతాంగానికి సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎవ్వరూ అధైర్యపడవద్దని, అనవసరమైన ప్రచారాలు నమ్మవద్దాయి రైతులకు తెలపాలన్నారు. జిల్లాలో ఎరువులను పక్క జిల్లాలకు తరలించే వారిపై, అధిక ధరలకు అమ్మే వారిపై, బ్లాక్ మార్కెట్ తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ పై వ్యవసాయాధికారులు ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దుల వద్ద పటిష్టమైన నిఘా పెట్టాలన్నారు. .యూరియా నిల్వలు జిల్లాలో మే నెల నుండే సిద్ధంగా ఉంచామని, జిల్లాకు చేరిన ఎరువులలో 50 శాతం ప్రభుత్వం ద్వారా అంటే ప్రభుత్వానికి చెందిన సొసైటీల ద్వారా మిగిలిన 50 శాతం ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . జిల్లాలోని డీలర్లు ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్‌చేసినా, అధిక ధరలకు అమ్మినా ఆక్రమంగా తరలించినా, వారి యొక్క లైసెన్సును రద్దుచేసి వారిపై ఎరువులనియంత్రణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పంటల బీమాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఎరువులను 117 సొసైటీల ద్వారా 10 డి సి ఎం ఎస్ ల ద్వారా పంపిణీ చేయడం..జరుగుతున్నదని . ఎక్కడైనా సొసైటీ లేనిచోట్ల అవసరమైతే ఆర్ఎస్కే ద్వారా మరియు ఎస్.పి.ఓల ద్వారా పంపిణీచేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. . ఎరువుల పంపిణీని ఆధార్ అనుసంధానం ద్వారా ఈ పాసు ద్వారాపారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా మాట్లాడుతూ జిల్లాలో యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు మరియు ఏడీఏలు వారి వారి మండలాల్లోనే ఎరువులు అవసరాలను గుర్తించి ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు.



## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### ఆళ్లగడ్డ అభివృద్ధికి 16 కోట్లతో పనులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్ళగడ్డ, జూలై 12 : రాష్ట్రాభివ ృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు అమచెయ్యలంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు కే సాధ్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని గాయత్రి నగరం లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కర పత్రాలను ఆందజేశారు. గాయత్రి నగర్ లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్ర మంతటా ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. సంక్షేమం తోపాటు అభివ ృద్ధి పనులు కూడా గ్రామాల్లో సరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆళ్లగడ్డ లో కొన్న చోట్ల రోడ్డు పనులు జరుగుతున్నాయని ఇంకా 16 కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులు చేస్తామని తెలిపారు. వైసిపి నాయకుల మాదిరిగా కల్లబొల్లి మాటలు చెప్పమని చేసే పనులు మాత్రమే చెబుతామన్నారు. నంద్యాలలో జరిగిన ఐఏబి సమావేశంలో రైతులు పాల్గొని వారి సమస్యలను డైరెక్ట్ గా అధికారులతో ఎమ్మెల్యేలతో సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో ఎవరైనా రైతులు మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టించే వారన్నారు. మా ప్రభుత్వం అలా కాదని ప్రజలందరికీ అందుబాటులో ఉండే ప్రభుత్వమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జయప్ప,టిడిపి నాయకులు చింతకుంట జాఫర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, చిన్న భోధనం రమణారెడ్డి, శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమాభిమానులు కాలనీవాసులు,పాల్గొన్నారు.



## శ్రీ కామేశ్వరి అమ్మవారికి మహిళలు ఆషాఢసారె సమర్పణ



మహానంది జూలై 12 (నంది పత్రిక)- మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు ఆషాఢసారె,ను సమర్పించినారు.నంద్యాల జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు మునగనూరు శ్రీలక్ష్మి,యాడికి శ్రీదేవి,నాగ శైలజల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆషాఢసారె,ను సమర్పించినారు.ముందుగా మహిళలంతా కోలాటాలు,న ృత్యాలు చేస్తూ అమ్మవారి నామస్మరణలు చేస్తూ రాగా ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు.అనంతరం స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, పసుపు కుంకుమ,సౌభాగ్య ద్రవ్యాలను ఇచ్చి మహిళలంతా వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీరాముని పాదతాకిడితో అహల్యకు శాపవిముక్తి

మంత్రాలయం జూల్12 (నందిదినపత్రిక ప్రతినిధి) పురాణాల్లో ఇంద్రుడు స్వర్గంలో నివసించే ప్రస్తావన ఉంది. స్వర్గానికి అధిపతి అయిన ఇంద్రుడు రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ, ఘ ృతాచి వంటి వేలాది అప్సరసలతో నివసిస్తున్నాడని చెబుతారు. ఇంద్రుడు ఎక్కువగా ఇంద్ర భోగములలో మునిగి ఉంటాడని చూపబడింది. దీనికి సంబంధించిన ఒక కథ ఉంది. దీనిని బ్రహ్మవైవర్త పురాణం, పద్మ పురాణాలలో ప్రస్తావించారు. పద్మపురాణం ప్రకారం ఇంద్రుని శరీరంపై ఉండే వెయ్యి కళ్ళు గౌతమ రుషి శాపం వల్ల వచ్చాయని, అయితే మొదట్లో అవి కళ్ళు కావు, వెయ్యి యోనిలు. తరువాత అవి కళ్ళుగా మారాయని చెబుతారు. దీని వెనుక ఉన్న కథ గురించి తెలుసుకుందాం. వెయ్యి కళ్ళ వెనుక ఉన్న పురాణ కథ ఏమిటంటే ఈపౌరాణిక కథ బ్రహ్మ వైవర్త పురాణం, పద్మ పురాణం రెండింటిలోనూ ప్రస్తావించబడింది. అహల్య గౌతమఎళీళీషి భార్య. ఆమెకు శాశ్వతంగా యవ్వనంగా ఉండే వరం లభించింది. ఆమె అత్యంత సౌందర్యవతి. ఒకసారి ఇంద్రుడు భూమిపై పర్యటనకు బయలుదేరినప్పుడు. అతను గౌతమ గుడిసె వెలుపల ఉన్న ఒక అందమైన స్త్రీని చూసి ఆమె పట్ల ఆకర్షితుడయ్యాడు. తరువాత ఆమె గౌతమ ఎళీళీషి భార్య అని అతనికి తెలిసింది, అయినప్పటికీ ఇంద్రుడు అహల్య దేవి వైపు ఆకర్షితుడు అయ్యాడు. అహల్య కోసం అతను ఒక ప్రణాళిక వేశాడు. చంద్రుని సహాయంతో వాతావరణాన్ని ఉదయంలా కనిపించేలా చేశాడు. చంద్రుడు కోడిగామారి కోడికూత కూశాడు. గౌతమ ఎళీళీషి సూర్యోదయం సమయంలో పూజ కోసం బయటకు వెళ్లేవాడు. కోడి కూత విన్న గౌతమ ఎళీళీషి ఉదయం అయిందని భావించి తన గుడిసే నుంచి నదివైపు బయలుదేరాడు. గౌతమఎళీళీషి తన గుడిసె నుంచి బయటకు వెళ్ళిన వెంటనే ఇంద్రదేవుడు గౌతమఎళీళీషిగా మారి మారువేషంలో అహల్య దేవిని ప్రేమకోసం ఆశించాడు. ఇంద్రుడికి గౌతమరుషి శాపం ఇంతలో నదివద్దకు చేరుకున్న గౌతమరుషి నదిని చూశాడు. ఇంకా సూర్యోదయం కాలేదని. రాత్రి ఉందని భావించాడు. తాను పొరపాటు పడ్డట్లు భావించి గౌతమరుషి తన గుడిసెకు తిరిగి వచ్చాడు. అక్కడ అహల్య, ఇంద్రుడు కలిసి ఉండడం చూశాడు. అప్పుడు ఆగ్రహంతో తన భార్య అయిన అహల్యాదేవిని రాయిగా మారమని శపించాడు. ఆతర్వాత గౌతమరుషి తనదివ్య ద ృష్టితో ఇంద్రుడి పన్నిన ఉపాయం అని తెలుసుకున్నాడు. దీంతో ఇంద్రుడిని కూడా శపించాడు. ఏయోని కోసం ధర్మాన్ని వదిలి భ్రష్టుడవైపోయావో ఆయోని నీశరీరంపై కనిపించాలని, వెయ్యి యోనిలతో శరీరం నిండి పోవాలని శపించాడు. సూర్య భగవానుని గురించి ఇంద్రుడు తపస్సు గౌతమమహర్షి తాను చేసిన తప్పుని క్షమించమని ఇంద్రుడు కోరాడు. అయితే గౌతమఎళీళీషి అతడిని క్షమించలేదు. దీంతో ఇంద్రుడు తనశాపం నివారణ కోసం సూర్యభగవానుడినికై తపస్సు చేశాడు. తనను శాపం నుంచి విముక్తి చేయాలని. అయితే సూర్యుడు గౌతమరుషి ఇచ్చిన శాపాన్ని నేను నివారించలేను. కానీ శరీరం మీద ఉన్న యోనిని కళ్ళుగా మార్చగలనని సూర్యదేవుడు చెప్పాడు. ఆ తరువాత ఇంద్రుని శరీరంలోని యోనులు కళ్ళుగా మార్చాడు. అహల్య దేవికి శాపం నుంచి విముక్తి గౌతమరుషి జరిగిన దానిలో అహల్యదేవి తప్పు లేదని అర్థం చేసుకున్నాడు. అయితే తన శాపాన్ని తిరిగి తీసుకోలేక పోయాడు. అయితే రాయి అయిన అహల్యకు శాపం నుంచి విముక్తి స్వయంగా విషు?వు ద్వారా లభిస్తుందని గౌతమి రుషి అహల్య దేవికి వరమిచ్చాడు. కాలక్రమంలో శ్రీరాముడి పాదాలు రాయిని తాకగా అహల్యంగా మారి శాపం నుంచి విముక్తి పొందింది..

## మద్యం దుకాణాలనుతనిఖీ చేసిన : ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్



ఆళ్ళగడ్డ, ప్రతినిధిజులై 12 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం లోని పలు మద్యం దుకాణాలను ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ క్రిషా?పురం లోని మద్యం దుకాణం లోని మద్యం బాటిళ్లను వాటి లేబిల్ లను పరిశీలించారు. ఈ సందరేగా సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలన్నారు. బిల్డు షాపులు పెడితే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. అలాగే ప్రభుత్వ నిర?యించిన రేట్ల కంటే అధికంగా అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్ఐ చంద్రవతి ఎక్సైజ్ సిబ్బందిపాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి నేత,సమీప బంధువు వైయస్సార్ సిపీ నేత ఇరగం రెడ్డి రామకృషా?రెడ్డిని పరామర్శించిన రెడ్య సోదరులు.



దువ్వూరు జూలై 12 నంది పత్రిక దువ్వూరు మండలం, చిన్నశింగన పల్లెగ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరుడు వైయస్సార్ సిపి నేత ఇరగంరెడ్డి రామక ృషా?రెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని స్వగ్రామం చిన్న శింగనపల్లెలోని వారి స్వగ ృహానికి రావడం జరిగింది. వైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్య%శీ% చంద్రశేఖర్ రెడ్డిలు శనివారం ఇరగం రెడ్డి రామక ృషా?రెడ్డి పరామర్శించి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామక ృషా?రెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్య%శీ% సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి, వైసీపీ నేతలు నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో జడ్జి పూజలు..



మహానంది జూలై 12 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో ఆళ్లగడ్డ తాలూకా,నంద్యాల ఇంచార్జి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఈయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.దర్శనం అనంతరం టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మనకు మోసపోవడానికి అవకాశాలు ఎక్కువ?

మంత్రాలయం జూలై12 (నందిదినపత్రిక ప్రతినిధి) కళ్ళు మోసం అందమైన ద ృశ్యాలు, డబ్బు, భౌతిక సంపదలు మనల్ని ఆకర్షిస్తాయి. కానీ అవి నిజమైన ఆనందాన్ని ఇవ్వవు.

చెవుల మోసం మధురమైన మాటలు, ప్రశంసలు వినడానికి ఇష్టపడతాం. కానీ, అవి కపటం కావచ్చు. ముక్కు మోసం, సువాసనలు, పరిమళ ద్రవ్యాలు మనల్ని ఆకర్షిస్తాయి. కానీ, అవి ఆరోగ్యానికి హాని కలిగించ వచ్చు. నాలుక మోసం రుచికరమైన ఆహారం తినాలనే కోరికవల్ల మోటాపనం, ఆరోగ్య సమస్యలు వస్తాయి. చర్మం మోసం,శారీరక సుఖాల వెనుక పరుగెత్తడం వల్ల ఆధ్యాత్మిక అభివ ృద్ధి కుంటు పడుతుంది. ఇంద్రియాలను జయించడం ఎలా? ఆదిశంకరాచార్యులు వివేకచూడామణిలో ఇంద్రియాలను నియంత్రించ డానికి మార్గాలు సూచించారు. వివేకం నిజమైనది, అనాసక్తిని గుర్తించడం. వైరాగ్యం. ప్రపంచ సుఖాలపై ఆసక్తి తగ్గించుకోవడం.ధ్యానం: మనస్సును శాంతపరచు కోవడం. సత్సంగం. జ్ఞానం ఇచ్చే సాధువుల సహవాసం. ముగింపు ఆది శంకర ఆచార్యులు చెప్పినట్లు, ఇంద్రియాలు మనల్ని మోసం చేయవచ్చు. కానీ, వివేకంతో వాటిని నియంత్రించుకుంటే, మనం జీవితంలో నిజమైన శాంతిని, ఆనందాన్ని పొందవచ్చు. ప్రక ృతిలోని జంతువులు తమ ఇంద్రియాలకు బానిసలై కానీ, మనిషి తన బుద్ధిని ఉపయోగించి, ఇంద్రియాలను అధిగమించి, ఉన్నత జీవితం గడపాలి. ఇంద్రియాలను జయించిన వాడే నిజమైన విజేత. ఈసందేశాన్ని ఆది శంకరాచార్యుల గ్రంథం మనకు అందిస్తోంది.

## 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారి మహిళా రెస్క్యూ బ ృందం




136 సంవత్సరాల సుదీర‌ చరిత్ర కలిగిన సింగరేణిలో పలువురు మహిళలు తొలి మహిళా రెస్క్యూ బ ృందంగా శిక్షణ పొందారు. సింగరేణిలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించేలా ఈ మహిళలు సన్నద్ధమయ్యారు. బొగ్గు బావిలోకి నీరు వచ్చినా, విషవాయువు వ్యాపించినా, లేదా ఇతర విపత్కర పరిస్థితులు తలెత్తినా వీరు సేవలు అందించనున్నారు. 13 మంది యువతులకు సింగరేణి యాజమాన్యం శిక్షణ ఇచ్చింది. వీరు 14 రోజుల పాటు కఠోర శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం సింగరేణి సీఎండీ వారికి ధ ృవీకరణ పత్రాలను అందజేశారు.

## హిందూ మతంలో శంఖానికి ప్రాముఖ్యత ఉంది.

మంత్రాలయం జూలై12 (నందిదినపత్రిక ప్రతినిధి) సనాతన హిందూధర్మంలో మత విశ్వాసం ప్రకారం. సముద్ర మథనం సమయంలో సంపద, విలువైన వస్తువులు, దేవతలతో పాటు శంఖం కూడా కనిపించింది. హిందూ మతంలో అన్ని రకాల శివలింగాలు, శాలిగ్రామాలను ఎలా పూజిస్తారో, అదే విధంగా వివిధ రకాల శంఖాలను పూజలో ఉపయోగిస్తారు. కొన్ని శంఖాలను ఊదడానికి, కొన్ని శంఖాలను పూజ, దర్శనానికి మాత్రమే మంగళ కరమైనవిగా భావిస్తారు. సనాతన సంప్రదాయంలో శుభప్రదానికి చిహ్నంగా పరిగణించబడే శంఖంలోని రకాలు, దాని మతపరమైన, జ్యోతిషశాస్త్ర ప్రాముఖ్యత గురించి వివరంగా తెలుసు కుందాం. శంఖంలో ఎన్ని రకాలు ఉన్నాయంటే? సనాతన సంప్రదాయంలో శంఖాలలో వివిధ రకాలు ఉన్నాయి. అయితే వీటిలో 10 రకాల శంఖాలు చాలా పవిత్రమైనవిగా పరిగణించ బడుతున్నాయి. వీటిలో కామధేను శంఖం, గణేష శంఖం, అన్నపూర? శంఖం, మోతీ శంఖం, విషు? శంఖం, ఐరావత శంఖం, పౌండ్ర శంఖం, మణిపుష్ప శంఖం, దేవదత శంఖం, దక్షిణావర్తి శంఖం ఉన్నాయి. ఈశంఖు స్థాపనలు ఉన్నవారి ఇంట్లో ఎల్లప్పుడూ సుఖసంతోషాలు, సంపదలు, సౌభాగ్యాలు ఉంటాయని విశ్వాసం. శంఖాన్ని పూజించడం ద్వారా అద ృష్టం మెరుగుపడుతుంది హిందూ మత విశ్వాసం ప్రకారం. అన్నిశంఖాలకు దాని స్వంత ప్రాముఖ్యత. అన్ని శంఖాలు కొన్ని శుభ ఫలితాలను అందిస్తాయి, అయితే విషు?శంఖం, మోతి శంఖం, దక్షిణావర్తి శంఖాలను ఇంట్లో ఉంచి వాటిని పూజించడం వల్ల వ్యక్తికి శుభం కలుగుతుంది. జీవితంలో దేనికీ లోటు లేదు. శంఖాన్ని పూజించడం, ఊదడంవల్ల కలిగే ప్రయోజనాలు. హిందూమతంలో శంఖం లక్ష్మీదేవికి సోదరునిగా పరిగణించబడుతుంది. శంఖాన్ని పూజించే ఇంట్లో సంపదలకు అధిదేవత అయిన లక్ష్మీ దేవి ఎల్లప్పుడూ నివసిస్తుంది.హిందూవిశ్వాసం ప్రకారం, ఏదైనా శుభకార్యాన్ని ప్రారంభించేటప్పుడు శంఖాన్ని ఊదడం వలన ఎటువంటి ఆటంకాలు లేకుండా సమయానికి పూర్తిఅవుతుంది. ప్రతిరోజూ పూజలో శంఖాన్ని ఊదడం వల్ల ఆఇంటిలోని ప్రతికూలశక్తి అంతా పోయి, అక్కడ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలు నెలకొంటాయని నమ్ముతారు. రోజూ శంఖం ఊదినవ్యక్తి ఊపిరితిత్తులు ఎప్పుడూ బలంగా ఉండి మనసు ప్రశాంతంగా ఉంటుంది. శంఖాన్ని ఇంట్లో ఉంచితే వాస్తుదోషం తొల గి పోతుంది. శంఖాన్ని ఇంటి గుమ్మం దగ్గర ఉంచితే ఎలాంటి ప్రతికూలశక్తి ఇంట్లోకి ప్రవేశించదని నమ్ముతారు.

# రైతుల దగ్గర కొనుగోలు చేసిన జొన్నలకు వారి అకౌంట్లో డబ్బులు పడేలా చూడాలి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


### తెలుగు గంగ కేసి కెనాల్ కు శనివారం అర్ధరాత్రి నీటిని విడుదల చేస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 12 నంది పత్రిక** తెలుగంగ కేసీ కెనాల్కు శనివారం అర్ధరాత్రి నీటిని విడుదల చేస్తున్నట్లు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు ఈ సందర్భేగా ఆమె మాట్లాడుతూ ఈరోజు శనివారం రాత్రి 12 గంటలకు కేసీ కెనాల్ మరియు తెలుగు గంగ కాలువకు నీటిని విడుదల చేస్తున్నట్టు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ రైతుల సమస్యల గురించి. చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని గత ఏడాది రైతులకు నీరు అందక చాలా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అలా కాకుండా ప్రతి ఒక్క రైతుకు నీరు అందాలని ఎమ్మెల్యే అధికారులకు తెలియజేశారు. రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన జొన్నలకు డబ్బులు పడేలాగా చూడాలని ముఖ్యమంత్రి శ్రీశైలం కు వచ్చినప్పుడు సంబంధిత మంత్రితో మాట్లాడడం జరిగిందని మళ్లీ ఈరోజు కూడా ఈ సమావేశంలో తెలియజేయడం జరుగుతుందని. రైతులు ఎవరు ఇబ్బంది పడకుండా త్వరగా వారి అకౌంట్లో డబ్బులు వేసే లాగా చూడాలని. కలెక్టర్ కు తెలిపినఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కేసీ కెనాల్ పై ఆళ్లగడ్డ పట్టణంలోని శిల్పా వెంచర్ నిర్మించిన వారిపై. కేసీ కెనాల్ అధికారులు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశామన్నారు . పలుమార్లుశిల్పా వెంచర్ పై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు శిల్పా వెంచర్లో మోసపోయి ఇల్లు కట్టుకున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని అలాగే శిల్పా వెంచర్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలెక్టర్ కు తెలిపారు.




ఆళ్లగడ్డ తాలూకా లోని అగ్రికల్చర్ మరియు కేసీ కెనాల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోను రైతులందరికీ ఏ పంట వేస్తే గిట్టుబాటు ధర వస్తుందో అని ఆ పంటలేవేసేలాగా చూసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# భగవంతుణి? అర్చించడానికి - నిజమైన అష్టదళ పుష్పాలు!!!




అహింస ప్రథమం పుష్పం! పుష్పం ఇంద్రియ నిగ్రహః !! సర్వ భూత దయా పుష్పం !

క్షమా పుష్పం విశేషతః !! జ్ఞాన పుష్పం తప: పుష్పం ! శాంతి పుష్పం తథైవ చ !!

సత్యం అష్ట విధం పుష్పో: ! విషో? హెూ ప్రీతి కరం భవేత్ !! అహింసా పుష్పం: ఏ ప్రాణికీ మానసికంగా బాధ కలిగించకుండా ఉండటమేదేవునికి సమర్పించే ప్రథమ పుష్పం.ఇంద్రియ నిగ్రహం:చేతులు, కాళ్లు మొదలైన కర్మేంద్రియాలు లను అదుపులో ఉంచుకోవడమే దేవుని అందించాల్సిన రెండో పుష్పం.దయ కష్టాల్లో, బాధలో ఉన్నవారిబాధను తొలగించడానికి చేసేదే దయ.....ఇది దేవునికి అర్పించే మూడో పుష్పం.క్షమ ఎవరైనా మనకి అపకారం చేసినా,ఓర్పుతో సహించడమే క్షమ....ఇది దేవునికి సమర్పించే నాలుగవ పుష్పం.ధ్యానం:ఇష్ట దైవాన్ని నిరంతరం మనసులో తలచుకుంటూ ఆయన మీదే మనసు లగ్నం చేయడం....ఇది దేవుని అందించే ఐదో పుష్పం.తపస్సు మానసిక ( మనస్సు),వాచిక (మాట),కాయక( శరీరం)లకు నియమాలు ఉండం తపస్సు.....ఇది దేవునికిచ్చే ఆరవ పుష్పంజ్ఞానం:పరమాత్మ గురించి సరైన తెలివితో ఉండడమే జ్ఞానం....ఇది దేవుని అర్చించాల్సిన ఏడవ పుష్పం.సత్యం ఇతరుల కు బాధ కలుగకుండా నిజాన్ని చెప్పడమే సత్యం.... ఇది దేవునికి అలంకరించాల్సిన ఎనిమిదవ పుష్పం

**పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)**

# 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

### అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి

### రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం

### మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్ లో పాల్గొననున్న సీఎం

**అమరావతి,చీఫ్ బ్యూరో జూలై 12:నంది పత్రిక** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష?వ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష?వ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా



మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కానారేన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 12(నంది పత్రిక)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (12.07.2025) శ్రీమతి సంధ్యాత్రివేణి మరియు వారి బృందం, ఎన్.టి.ఆర్. జిల్లా వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శక్తి సహిత గణపతి, ముదాకరాత్త మోదకం, కైలాసగిరిలోన, శంకరం శివశంకరం, నమ:శివాయా నటేశ్వరాయ, శంభో... శివశంభో, పాహి పాహి గజననా తదితర గీతాలను రేణుశ్రీ, జ్ఞాన, లాస్యప్రియ, నందిని, గోపి, సంధ్యాత్రివేణి తదితరులు ఆలాపించనున్నారు.

**ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని జగన్మోహిని అందించనున్నారు.** కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# విమానం వాష్ రూంలో దమ్ముకొట్టిన జంట... 17 గంటల పాటు ప్రయాణికులకు అగచాట్లు!

### మెక్సికో నుంచి యూకే వెలుతున్న విమానం

### విమానం బాత్రూం నుంచి సిగరెట్ పొగ

### విమానాన్ని దారి మళ్లించిన పైలెట్లు

మెక్సికోలోని కాంకన్ నుంచి లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళుతున్న టీయూఐ ఎయిర్‌వేస్ విమానంలో జరిగిన ఒక అసాధారణ సంఘటనలో, ఒక జంట విమాన బాత్రూంలో ధూమపానం చేస్తూ పట్టుబడడంతో ప్రయాణికులు 17 గంటలకు పైగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటన జులై 8న సంభవించింది. ఇది విమానంలోని వందలాది మంది ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. విమాన భద్రతా నిబంధనల ఉల్లంఘనకు ఒక ఉదాహరణగా నిలిచింది. విమానం కాంకన్ నుంచి లండన్ గాట్విక్‌కు బయలుదేరిన కొద్ది సమయంలోనే, బాత్రూంలో పొగ తాగుతున్నట్టు విమాన సిబ్బంది గుర్తించారు. విమానంలో స్మోకింగ్ కఠినంగా నిషేధించబడిన విషయం అందరికీ తెలిసిందే. సిబ్బంది వెంటనే పరిశీలన చేపట్టగా, ఒక జంట సిగరెట్లు తాగుతూ ఉన్నట్లు తేలింది. ఈ జంట విమాన భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమే కాక, ఇతర ప్రయాణికుల భద్రతకు కూడా ముప్పు కలిగించారు. కెప్టెన్ వెంటనే ఈ జంటను హెచ్చరించి, ధూమపానం కొనసాగితే విమానాన్ని మళ్లించాల్సి వస్తుందని ప్రకటించారు. అయినప్పటికీ, ఆ జంట హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో, విమానాన్ని అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. భద్రతా కారణాల రీత్యా, విమానం అమెరికాలోని మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాత్రి 9:30 గంటల సమయంలో ల్యాండ్ అయింది. ఆ జంటను విమానం నుంచి దించివేసి, స్థానిక అధికారులకు అప్పగించారు. అయితే, ఆ విమాన సిబ్బంది విధులు చట్టపరమైన పని గంటలను మించిపోవడంతో, వారు ఆ విమానాన్ని తిరిగి తీసుకెళ్లే వీల్లేకపోయింది. దీంతో, యూకే నుంచి ఒక రిలీఫ్ సిబ్బందిని బాంగోర్‌కు పంపాల్సి వచ్చింది. ఇది మరింత ఆలస్యానికి కారణమైంది. ప్రయాణికులు బాంగోర్ విమానాశ్రయంలోని సైనిక ఎయిర్‌బేస్ విభాగంలో ఒక ఇరుకైన లాంజ్‌లో 17 గంటలకు పైగా గడపవలసి వచ్చింది. ఈ పరిస్థితిని బ్రిటిష్ ప్రయాణికుడు టెర్రీ లారెన్స్ (66) "యుద్ధజోన్"గా వరి?ంచాడు. చూస్తుంటే ఇది మిలిటరీ ఎయిర్ పోర్ట్ లా ఉందని, ప్రయాణికులకు క్యాంప్ బెడ్‌లు, కొద్దిపాటి ఆహారం మాత్రమే అందించారని వెల్లడించాడు. ఇది తమకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించిందని వాపోయాడు. చివరకు, జులై 9న స్థానిక సమయం మధ్యాహ్నం 3 గంటలకు విమానం గాట్విక్‌కు బయలుదేరి సురక్షితంగా చేరుకుంది. ఈ ఘటనలో ఆ జంటపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టీయూఐ ఎయిర్‌వేస్ ఈ ఘటనపై క్షమాపణలు చెప్పి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ ఘటన విమాన ప్రయాణ నిబంధనలను కఠినంగా పాటించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది.

## రాధికా యాదవ్ హత్య.. నన్ను ఉరితీయండంటూ తండ్రి పశ్చాత్తాపం!

హర్యానా రాష్ట్ర స్థాయి టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్?ను హత్య చేసిన తండ్రి దీపక్ యాదవ్ పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. రాధిక హత్య కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆవేశంలో హత్య చేసిన దీపక్ ఇప్పుడు కుమిలిపోతున్నాడని అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ మేరకు దీపక్ సోదరుడు విజయ్ మీడియాతో మాట్లాడుతూ, "హత్య చేయడం చాలా పెద్ద తప్పిదం. దీపక్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళ్లినప్పుడు నేను వెంట ఉన్నాను. ఆ సమయంలో అతడు పశ్చాత్తాపంతో ఉన్నాడు. నన్ను ఉరితీసే విధంగా ఎఫ్ఐఆర్ రాయండని కూడా పోలీసులకు చెప్పాడు. ఆడపిల్లను చంపేశానని రోదించాడు" అని వెల్లడించాడు. ప్రస్తుతం దీపక్ రెండు వారాల జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నాడు. రాధికను తండ్రి దీపక్ హత్య చేయడానికి గల కారణాలు తెలియరాలేదు. తన సంపాదనపై ఆధారపడి బతుకుతున్నారంటూ కుమార్తె అవహేళన చేయడంతో తండ్రి హత్య చేసినట్లుగా మొదట వార్తలు వచ్చాయి.

# బీసీ రిజర్వేషన్ల అంశం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై పాయల్ శంకర్ విమర్శలు

బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారని, మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీంకోర్టు అంగీకరించవని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బీసీలను మోసం చేస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్డినెన్సు తీసుకురాకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదని ఆయన మండిపడ్డారు. శాసనసభ సమావేశాలను ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను ఏ విధంగా అమలు చేస్తారో చర్చించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా, బీసీలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడాలని ఆయన సూచించారు.

## బస్సు నడిపిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి!

తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా బస్సు నడిపారు. ఈరోజు నల్గొండ బస్ స్టేషన్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి 40 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భేగా కోమటిరెడ్డి స్వయంగా బస్సు నడిపి అందరిలో ఉత్సాహం నింపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డ్రైవర్ సీటులో కూర్చొని కొంత దూరం బస్సు నడపగా, మంత్రి పొన్నం ప్రభాకర్, వేముల వీరేశం, మరికొందరు నాయకులు అందులో ప్రయాణించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు నడుపుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

## కోల్ కతా ఐఐఎం అత్యాచారం వ్యవహారంలో కొత్త ట్విస్ట్!

కోల్ కతాలోని ప్రఖ్యాత ఐఐఎం బాయ్స్ హాస్టల్ లో ఓ విద్యార్థి తనపై అత్యాచారం చేశాడంటూ ఓ విద్యార్థిని సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. తాను మానసిక సమస్యలతో బాధపడుతున్నానని, దాంతో ఆ విద్యార్థి కౌన్సెలింగ్ ఇస్తానని హాస్టల్ కు పిలిచి తనకు మత్తుమందు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చాని ఆ అమ్మాయి తెలిపింది. తాను స్పృహ కోల్పోగా, తనపై అత్యాచారం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ వ్యవహారం ఆసక్తికర మలుపు తిరిగింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) కలకత్తా విద్యార్థినిపై అత్యాచారం జరిగిందన్న వార్తలను ఆమె తండ్రి ఖండించారు. తన కుమార్తె ఆటో-రిక్షాలో నుంచి పడిపోయిందని, అపస్మారక స్థితిలోకి వెళ్ళిందని ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి 9:34 గంటలకు తనకు ఫోన్ వచ్చిందని, తన కుమార్తెను పోలీసులు రక్షించి ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగానికి తరలించారని ఆయన పేర్కొన్నారు. తన కుమార్తెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని, ఆమెను హింసించలేదని లేదా దురుసుగా ప్రవర్తించలేదని తండ్రి పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులో భాగంగా తన కుమార్తె ఏదో వ్రాయమని అడిగారని, దాంతో ఆమె ఆ పత్రంలో వివిధ అంశాలను రాసిందని ఆయన వెల్లడించారు. ఆమె చెప్పిన ప్రకారం ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామని పోలీసులు చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే, తాను తన కుమార్తెతో మాట్లాడానని, తనపై ఎలాంటి అత్యాచారం జరగలేదని ఆమె తనతో చెప్పిందని ఆయన వివరించారు. పోలీసులు చెప్పినట్టే ఫిర్యాదు పత్రంలో రాశానని పేర్కొందని కూడా ఆయన వెల్లడించారు.




# ఉప్పాల హారికపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: యాంకర్ శ్యామల

### రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందన్న శ్యామల

### జిల్లా ప్రథమ పౌరురాలిపై దాడి ఆందోళనకరమని వెల్లడి

### మనం అటవిక రాజ్యంలో ఉన్నామా అంటూ ట్వీట్

కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని చెప్పేందుకు ఈ ఘటన ఒక ఉదాహరణ అని విమర్శించారు. గంటన్నర సేపు మీటింగ్‌కు హాజరుకాకుండా అడ్డుకున్నారని, రోడ్డుపై కారును ఆపేసి అద్దాలను పగలగొట్టారని శ్యామల ఆరోపించారు. ఒక జిల్లా ప్రథమ పౌరురాలిగా ఉన్న హారికపై ఈ దారుణ చర్య జరిగడం ఆందోళనకరమని తెలిపారు. "ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా... లేక ఆటవిక రాజ్యంలో ఉన్నామా...! ఒక బీసీ మహిళపై చేసినటువంటి ఈ దాడిని కచ్చితంగా గుర్తు పెట్టుకుంటాం. గంటన్నర సేపు మీటింగ్ కి రానివ్వకుండా, రోడ్డుమీద ఆపేసి, కారు అద్దాలు పగలగొట్టి, ఒక జిల్లా ప్రథమ పౌరురాలు అయిన జడ్పీ చైర్ పర్సన్ పై మీరు ఇంత దారుణంగా ప్రవర్తిస్తే ఇంక సామాన్య మహిళల పరిస్థితి ఏంటి...? రాష్ట్రంలో, జిల్లాల్లో మహిళల పట్ల మీ ప్రభుత్వ తీరు మరొకసారి మీరు నిరూపించుకున్నారు. మహిళలంటే మీకు గౌరవం లేదు, మహిళలను మీరు ఎంత చులకనగా చూస్తున్నారో అన్నదానికి ఇదే ఒక ఉదాహరణ. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ గారూ... మీ పాలనలో మహిళల పట్ల మీరు ప్రవర్తించే తీరు న భూతో న భవిష్యత్" అంటూ శ్యామల ట్వీట్ చేశారు.

## అధ్యాపకుడి వేధింపులు... పెట్రోల్ పోసి నిప్పంటించుకున్న విద్యార్థిని

ఒడిశాలోని బాలాసోర్‌లోని ఒక కళాశాలలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలతో ఓ అధ్యాపకుడిపై ఫిర్యాదు చేసిన విద్యార్థిని, వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో ఆమె 95 శాతం కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెను కాపాడబోయిన మరో విద్యార్థికి కూడా 70 శాతం కాలిన గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆ అధ్యాపకుడిని అరెస్టు చేశారు. ఉన్నత విద్యాశాఖ కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసింది. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యబన్షి సూరజ్ హామీ ఇచ్చారు. ఫకీర్ మోహన్ కళాశాలలో చదువుతున్న బాధిత విద్యార్థిని జులై 1న కళాశాల అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేసింది. తన విభాగాధిపతి సమీర్ కుమార్ తనను వేధిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. వారం రోజుల్లో అతనిపై చర్యలు తీసుకుంటామని విద్యార్థినికి హామీ ఇచ్చినప్పటికీ, అది జరగలేదని తెలుస్తోంది. అధ్యాపకుడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మనస్తాపం చెందిన బాధిత విద్యార్థిని, ఇతర విద్యార్థులతో కలిసి కళాశాల గేటు వెలుపల నిరసనకు దిగింది. ఆ సమయంలో విద్యార్థిని ఒక్కసారిగా అక్కడి నుంచి పరుగెత్తుకుంటూ ప్రిన్సిపల్ కార్యాలయం వద్దకు వెళ్లి, తనపై తాను పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుంది.

మంటలు అంటుకున్న తర్వాత ఆమె కారిడార్‌లో పరుగెత్తుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఒక విద్యార్థి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించగా, అతని టీషర్టుకు కూడా మంటలు అంటుకున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com